# ప్రభాత సూర్యుడు

తెలుగు దినపత్రిక

RANGAREDDY, EDITION : 01, VOLUME : 76 EDITOR:CHERUKU UPENDAR, DATE : SUNDAY 16 JULY 2023 PAGES:4, RATE: Rs.5/-

రంగారెడ్డి సంపుటి : 01 సంచిక : 76 ఎడిటర్ : చెరుకు ఉపేందర్ తేదీ : ఆదివారం 16 జూలై 2023 పేజీలు : 4 వెల : 5/-


తెలంగాణలో

## మరో ఐదురోజుల పాటు వర్షాలు



హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు

తెలంగాణలో మరో ఐదురోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం పేర్కొంది. శనివారం నుంచి ఆదివారం ఉదయం వరకు ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్,

మిగతా 2లో...

## ఫ్రీ కరెంట్ పైనే.. రాజకీయం..!



▶ ఎన్నికల దాకా..లైవ్ లోనే ▶ తెలంగాణలో ఉచిత విద్యుత్ మాటల మంటలు

▶ కాంగ్రెస్ అధికారంలోకి వస్తే పథకానికి తిలోదకాలిస్తారంటూ ప్రచారం

తెలంగాణలో ఉచిత విద్యుత్ మాటల మంటలు ఇప్పట్లో తగ్గేలా లేవు. ఏ క్షణంలో రేవంత్ రెడ్డి ఏం చెప్పాలనుకుని ఏ కామెంట్లు చేశారో కానీ ఆ క్షణమే భారత రాష్ట్ర సమితి నాయకులకు కొన్ని నెలలకు సరిపడా ఫీడింగ్ ఇచ్చినట్లయ్యింది. బీఆర్ఎస్ కీలక నేతలు మంత్రులు కేటీరామారావు, హరీశ్ రావు, పువ్వాడ అజయ్ కుమార్ మొదలుకుని రాష్ట్ర, జిల్లా నాయకులంతా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఉచిత విద్యుత్ పథకానికి తిలోదకాలిస్తారంటూ వాడవాడలా ప్రచారం చేస్తున్నారు. తెలంగాణ కాంగ్రెస్ నాయకులకు ఇపుడు ప్రభుత్వంపై ఆరోపణలు, విమర్శలు చేసే పని తప్పిపోయి.. ఉచిత విద్యుత్ పథకం కొనసాగిస్తామన్న క్లారిఫికేషన్ ఇచ్చుకోవాల్సి వస్తోంది. ఉచిత విద్యుత్ పథకం క్రెడిట్ వందశాతం దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డికే దక్కుతుందనడంలో సందేహమే లేదు. ఎల్బీ స్టేడియం వేదికగా రైతాంగానికి ఉచిత విద్యుత్ అమలు చేస్తూ ఏ క్షణంలో వైఎస్ఆర్ సంతకం చేశారో కానీ ఆ పథకాన్ని ఎవ్వరూ రద్దు చేయలేని .. కనీసం సవరించలేని పథకంగా మారింది. విద్యుత్ ట్రాన్స్‌కాంలకు నష్టాలను మూటగడుతున్నా పథకాన్ని కొనసాగించాల్సిన కంపల్షన్ ఇపుడు అధికారంలో ఎవరు వున్నా వారిపై పడుతోంది. నిజానికి ఉచిత విద్యుత్ సౌకర్యం అందరికీ వర్తింప చేయాల్సిన అవసరం లేదు. మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో పాటు వందల ఎకరాలలో

మిగతా 2లో...

భారత్, ఫ్రాన్స్ సంబంధాల్లో

## మహా విప్లవం



పారిస్- ప్రభాత సూర్యుడు

భారత్-ఫ్రాన్స్ సంబంధాల్లో శుక్రవారం విప్లవాత్మక పరిణామం జరిగింది. ఇరు దేశాల ద్వైపాక్షిక సహకారం మరింత బలోపేతమయ్యే విధంగా యుద్ధ విమానం ఇంజిన్‌ను సంయుక్తంగా అభివృద్ధి చేయబోతున్నాయి. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఫ్రెంచ్ ప్రెసిడెంట్ ఎమ్మాన్యుయేల్ మేక్రన్ ద్వైపాక్షిక చర్చల అనంతరం దీనికి సంబంధించిన ప్రకటన వెలువడింది. భారత్-ఫ్రాన్స్ సంయుక్తంగా యుద్ధ విమానం ఇంజిన్‌ను అభివృద్ధి చేయడం కోసం ఫ్రెంచ్ ఏవియేషన్ కంపెనీ సాఫ్రాన్, భారత దేశానికి చెందిన రక్షణ రంగ

మిగతా 2లో...

20వ తేదీన

## కాంగ్రెస్లోకి జూపల్లి

కొల్లాపూర్ సభకు హాజరు కానున్న ప్రియాంకా గాంధీ



మహబూబ్ నగర్- ప్రభాత సూర్యుడు

మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు 20వ తేదీన కాంగ్రెస్ పార్టీలో చేరనున్నారు. కొల్లాపూర్ లో భారీ బహిరంగసభ ఏర్పాటు చేశారు. ఈ సభకు ప్రియాంకా గాంధీ హాజరు కానున్నారు. ఈ సభలో జూపల్లి .

మిగతా 2లో...

ఎన్నికల వేళ...మెదక్ లో ఫ్రీ లైసెన్స...

## తాయిలాలు ప్రారంభించేసిన నేతలు

మెదక్- ప్రభాత సూర్యుడు



తెలంగాణలో ఎన్నికలు దగ్గర పడుతున్నాయ్.. ఇంకేముంది పార్టీలు ఓటర్లను ఆకట్టుకునేందుకు ఇప్పటినుంచే ఎత్తుకు పైఎత్తులు వేస్తున్నాయ్.. ఎన్నికలకు ఇంకా చాలా సమయముంది.. కానీ.. దుబ్బాక నియోజకవర్గ పరిధిలోని యువతను ఆకర్షించే పనిలో పడ్డాయట బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు.. ఇప్పటి నుండే నియోజకవర్గ పరిధిలో ఉన్న యువతీ, యువకులకు గాలం వేస్తున్నారు.. ప్రస్తుతం దుబ్బాక నియోజకవర్గ పరిధిలో ఉన్న యువతీ, యువకులు ఎమ్మెల్యే, ఎంపీ కార్యాలయాల వద్ద క్యూ కడుతున్నారట.. ఎందుకో తెలుసా..? ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ కోసం.. అవును మీరు విన్నది నిజమే ప్రస్తుతం దుబ్బక నియోజకవర్గ పరిధిలో ఇదే ఇంట్రెస్ట్ టాపిక్ అయ్యింది. 18 సంవత్సరాలు నిండిన యువతీ, యువకులకు ఉచితంగా డ్రైవింగ్ లైసెన్స్ లను ఇప్పిస్తున్నారు అక్కడి ఎమ్మెల్యే రఘునందన్ రావు.. ఎంపీ కొత్త ప్రభకర్ రెడ్డి..మొదట ఈ విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే రఘునందన్ రావు ప్రకటించారు. 18 ఏళ్ళు నిండిన టూవీలర్ లైసెన్స్ కోసం తన కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని యువతకు పిలుపునిచ్చారు. దీంతో నియోజకవర్గ పరిధిలోని

మిగతా 2లో...

నియోజకవర్గంలో

## 100 మందికి రూ.లక్ష సాయం



హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు

బీసీల్లో వెనుకబడిన చేతివృత్తులు, కుల వృత్తుల కుటుంబాలకు ఇవాళ్టి నుంచి రూ. లక్ష సాయం అందించనుంది సర్కార్. తొలి విడతలో భాగంగా లబ్ధిదారులను గుర్తించింది. తెలంగాణలోని బీసీ చేతి, కుల వృత్తుల వారికి రూ.లక్ష ఆర్థికసాయం పథకాన్ని తెలంగాణ సర్కార్ తీసుకొచ్చిన సంగతి తెలిసిందే. ఇప్పటికే దరఖాస్తుల ప్రక్రియ పూర్తికాగా.... లబ్ధిదారుల ఎంపిక పై కసరత్తు పూర్తి చేసింది. తొలి

మిగతా 2లో...

సుఖేష్‌కు కేటీఆర్

## లీగల్ నోటీసులు




హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు

సుఖేశ్ ఆరోపణలపై కేటీఆర్ సీరియస్‌గా రియాక్ట్ అయ్యారు. ఇలాంటి క్రిమినల్‌ను తాను ఎప్పుడూ కలవలేదంటూనే అతనిపై న్యాయపోరాటం చేస్తామని చెప్పుకొచ్చారు. ఇలాంటివి ప్రచురించే ముందు మీడియా కూడా ఆలోచించుకోవాలని సూచించారు. గత కొన్ని నెలలుగా కవితను టార్గెట్ చేసిన సుఖేశ్ చంద్రశేఖర్ ఈసారి కేటీఆర్ ప్రస్తావ తీసుకొచ్చారు. ఈమేరకు గవర్నర్‌కు లేఖ రాసినట్టు కూడా ఆయన లాయర్ చెప్పుకొచ్చారు.

దీనిపై కేటీఆర్ నుంచి తీవ్రమైన ప్రతిఘటన వచ్చింది. ఉద్దేశపూర్వకంగా

మిగతా 2లో...

ప్రకృతిని కాపాడుకుందాం..

## పర్యావరణాన్ని పరిరక్షించుకుందాం

- ఐక్యరాజ్యసమితి వేదికగా.. ప్రపంచ దేశాలకు భారత పర్యాటక మంత్రి కిషన్ రెడ్డి పిలుపు
- ఈ దిశగా 'మిషన్ లైఫ్' వంటి కార్యక్రమాలతో.. ప్రత్యేక కార్యాచరణతో భారత ప్రభుత్వం ముందుకెళ్తోందని వెల్లడి
- 'మీరు కూడా రండి.. భారతదేశం సాధిస్తున్న ప్రగతిని చూడండి' అని ప్రపంచదేశాలకు కేంద్రమంత్రి ఆహ్వానం
- సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను చేరుకునేందుకు 'గోవా రోడ్ మ్యాప్' ఆధారంగా అంతా కలిసి పనిచేద్దామని సూచన
- పర్యాటక రంగాభివృద్ధికి భారత ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాల వెల్లడి
- నేడు టూరిజం వర్కింగ్ గ్రూప్ సమావేశాలను ముందుండి నడిపామన్న కేంద్ర పర్యాటక మంత్రి

న్యూయార్క్ - ప్రభాత సూర్యుడు



ప్రకృతిని కాపాడుకుంటూ.. పర్యావరణాన్ని పరిరక్షిం చుకుంటూ పరస్పర సమన్వయంతో.. ముందుకెళ్లినపుడే సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను నిర్దేశించుకున్న సమయానికి చేరుకోవచ్చని.. భారత పర్యాటక శాఖ మంత్రి శ్రీ జి.కిషన్ రెడ్డి పేర్కొన్నారు. ఇందుకోసం ప్రపంచదేశాలన్నీ ఏకతాటిపైకి వచ్చి పనిచేద్దామని కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు. పర్యాటక రంగంలో ఆర్థిక ప్రగతి, సామాజిక, పర్యావరణ సుస్థిరత అంశంపై

మిగతా 3లో...

టమాటా బాటలో

## కందిపప్పు



హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు

ఒక చిన్న టమాటా యావత్ దేశాన్నీ కుదిపేస్తోంది, చుక్కల్లో చేరిన రేటుతో ఠారెత్తిస్తోంది. ఇప్పుడు, ధరల కత్రతో జనం నెత్తిన దరువేయడానికి కందిపప్పు రెడీగా ఉంది. దేశంలో అన్ని రకాల పప్పుల రేట్లు క్రమంగా

మిగతా 3లో...

### భారత్, ఫ్రాన్స్ సంబంధాల్లో
# మహా విప్లవం

(మొదటిపేజీ తరువాయి)

పరిశోధన, అభివృద్ధి సంస్థ ఈ ఏడాది చివరిలోగా ఓ ప్రణాళికను రూపొందిస్తాయి. ఇండియన్ మల్టీ రోల్ హెలికాప్టర్ ప్రోగ్రామ్ లో భాగంగా ఫ్రాన్స్‌లోని సాఫ్రాన్ హెలికాప్టర్ ఇంజిన్‌తో కలిసి హెవీ లిఫ్ట్ హెలికాప్టర్స్ మోటరైజేషన్ కోసం పారిశ్రామిక సహకారాన్ని ఇరు దేశాలు పెంపొందించుకుంటాయి. హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ ఫ్రాన్స్‌లోని సాఫ్రాన్ హెలికాప్టర్ ఇంజిన్ మధ్య ఒప్పందం కుదిరింది. భారత్-ఫ్రాన్స్ మధ్య ఉన్న పరస్పర నమ్మకం స్ఫూర్తితో ఈ వెంచర్స్‌ను కుదుర్చుకున్నట్లు ఈ ప్రకటనలో తెలిపారు. సాంకేతిక పరిజ్ఞానం బదిలీలో ఇండో-ఫ్రాన్స్ అనుభవం ఆధారంగా క్రిటికల్ కాంపొనెంట్స్, టెక్నాలజీ బిల్డింగ్ బ్లాక్స్‌ను పంచుకోవడం, ఉమ్మడిగా అభివృద్ధి చేయడంలో ఇరు దేశాలకు పరస్పర విశ్వాసం ఉన్నట్లు తెలిపింది. భారత దేశం 26 రఫేల్-ఎం నావల్ ఫైటర్ జెట్స్ కొనడం గురించి ఈ డాక్యుమెంట్‌లో వెల్లడించలేదు. కానీ భారత వైమానిక దళం కోసం భారత దేశం కొనుగోలు చేసిన 36 రఫేల్ యుద్ధ విమానాలను సకాలంలో భారత దేశానికి అందించడం గురించి మాత్రమే తెలిపింది. మేక్రన్‌తో సంయుక్త మీడియా సమావేశంలో మోదీ మాట్లాడుతూ, రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలకు మూల స్తంభం రక్షణ సంబంధాలేనని చెప్పారు. పరస్పర నమ్మకానికి ఇది చిహ్నమని చెప్పారు. 'మేక్ ఇన్ ఇండియా', 'స్వయంసమృద్ధ భారత దేశం' కార్యక్రమాల్లో ముఖ్యమైన భాగస్వామి ఫ్రాన్స్ అని తెలిపారు. జలాంతర్గాములైనా, నావికా దళ విమానాలైనా, తాము కలిసికట్టుగా అభివృద్ధి చేసి, అందుబాటులోకి తీసుకురావాలనుకుంటున్నామని, కేవలం తమ అవసరాలు మాత్రమే కాకుండా మిత్ర దేశాల అవసరాలను కూడా తీర్చాలని కోరుకుంటున్నామని తెలిపారు. ఉగ్రవాదంపై పోరాటంలో భారత్-ఫ్రాన్స్ కలిసికట్టుగా పని చేస్తున్నాయన్నారు. క్రాస్ బోర్డర్ టెర్రరిజంపై కఠినంగా వ్యవహరించాలని తాము బలంగా విశ్వసిస్తున్నామన్నారు. భారత దేశ యూనిఫైడ్ పేమెంట్ ఇంటర్‌ఫేస్‌ను ఫ్రాన్స్‌లో ప్రారంభించడానికి ఇరు దేశాలు అంగీకరించాయన్నారు. మర్సెల్లీస్ నగరంలో కొత్తగా భారత కాన్సులేట్‌ను ఏర్పాటు చేస్తామని చెప్పారు. మోదీ ఈ నెల 13, 14 తేదీల్లో ఫ్రాన్స్‌లో పర్యటించారు. మోదీ, మేక్రన్ చర్చల అనంతరం సెల్ఫీ తీసుకున్నారు. ఈ ఫోటోను మేక్రన్ ట్వీట్ చేశారు. దీనికి కేప్షన్‌ను ఫ్రెంచ్, హిందీ, ఇంగ్లిష్ భాషల్లో ఇచ్చారు. "భారత్-ఫ్రెంచ్ భాగస్వామ్యం కలకాలం వర్ధిల్లాలి" అని శీర్షికను రాశారు. మోదీ దీనిని రీట్వీట్ చేసి, "ఎప్పటికీ స్నేహితులమే" అని తెలిపారు. మోదీ శుక్రవారం ఫ్రాన్స్ బాస్టిల్లే డే ఉత్సవాల్లో గౌరవ అతిథిగా పాల్గొన్నారు. భారతీయ త్రివిధ దళాలు, భారత వాయు సేనకు చెందిన రఫేల్ ఫైటర్ జెట్స్ కూడా ఈ కవాతులో పాల్గొన్నాయి. మోదీకి ఫ్రాన్స్ అత్యున్నత పురస్కారం గ్రాండ్ క్రాస్ ఆఫ్ ది లెజియన్ ఆఫ్ ఆనర్‌ను ప్రదానం చేశారు.

### 20వ తేదీన
# కాంగ్రెస్లోకి జూపల్లి

(మొదటిపేజీ తరువాయి)

తోపాటు ఎమ్మెల్సీ కూచుకుల్లా దామోదర్ రెడ్డి తోపాటు మరికొందరు పార్టీలో చేరనున్నారు . కొల్లాపూర్ సభ ఖమ్మం సభకంటే విజయవంతం అవుతుందని కాంగ్రెస్ నేతలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. బిజెపి లో లుకలుకలున్నాయి .. కాషాయం పార్టీలో చాలామంది నేతల మధ్య భిన్నాభిప్రాయాలున్నాయన్నారు. బిఆర్ఎస్ ను ఎదుర్కొనే పార్టీ కాంగ్రెస్ ఒక్కటేనని.. ఎన్ని మాయమాటలు చెప్పిన బిఆర్ఎస్, బీజేపీలను నమ్మరని మల్లు భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. 100 సీట్లతో రాష్ట్రంలో 300 సీట్లతో కేంద్రంలో కాంగ్రెస్ సర్కార్ లు ఏర్పడనున్నాయి. ప్రజా ప్రభుత్వం కావాలంటే కాంగ్రెస్ పార్టీకి ఓటెయ్యాలని పిలుపునిచ్చారు. కొల్లాపూర్ సభా ఏర్పాట్లపై చర్చించేందుకు సోమవారం భట్టి విక్రమార్క నివాసానికి జూపల్లి కృష్ణారావు వచ్చారు. పాదయాత్ర విజయవంతపై భట్టికి జూపల్లి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జూపల్లి మీడియాతో మాట్లాడుతూ... కొల్లాపూర్లో జరగబోయే బహిరంగ సభకు రావాలని భట్టిని కోరినట్లు తెలిపారు. ప్రజా సమస్యలపై అనేక విషయాలు యాత్రలో తెలుసుకున్నట్లు భట్టి చెప్పారన్నారు. మహబూబ్ నగర్ జిల్లా నేతలంతా కలిసి మాట్లాడుకున్నామని..పారు. సభకు జాతీయ నేతలు రాబోతున్నారని.. సభను సక్సెస్ చెయ్యాలని చూస్తున్నామన్నారు. అన్ని నియోజకవర్గాల నుంచి నేతల చేరికలు ఉంటాయన్నారు. కూచుకుల్లా దామోదర్ రెడ్డి ఆయన కుమారుడు, మేఘా రెడ్డితో పాటు చాలామంది నేతలు కాంగ్రెస్లో చేరనున్నట్లు జూపల్లి కృష్ణారావు వెల్లడించారు. జూపల్లి కాంగ్రెస్లో చేరుతున్నందుకు ధన్యవాదాలు అని భట్టి అన్నారు. జూపల్లి చేరిక పార్టీకి, రాష్ట్రానికి ఉపయోగపడుతుందన్నారు. చేరిక సమయంలో భారీ బహిరంగ సభను నిర్వహిస్తున్నామని.. సభ ద్వారా తెలంగాణ సమాజానికి ఓ మెసేజ్ వెళ్లనుందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా నేతలు క్యాడర్ కదిలిరావాలని పిలుపునిచ్చారు. జూపల్లి కృష్ణారావు మొదట కాంగ్రెస్ లోనే ఉండేవారు. తెలంగాణ ఉద్యమ సమయంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. మంత్రి కూడా అయ్యారు. 2018 ఎన్నికల్లో ఆయన కాంగ్రెస్ అభ్యర్థి బీరం హర్షవర్ధన్ రెడ్డి చేతిలో ఓడిపోయారు. ఆ తర్వాత ఆయన బీఆర్ఎస్ లో చేరడంతో ... జూపల్లి కృష్ణరావుకు ప్రాధాన్యం తగ్గిపోయింది. వచ్చే ఎన్నికల్లో టిక్కెట్ కూడా ఇచ్చే అవకాశం లేకపోవడతో ఆయన కాంగ్రెస్ లో చేరాలని నిర్ణయించుకున్నారు

# ఫ్రీ కరెంటు పైనే.. రాజకీయం..!

(మొదటిపేజీ తరువాయి)

పంటలు పండించే భూస్వామ్య రైతులు కూడా ఉచిత విద్యుత్ ఫలాలను పొందుతున్నారు. నిజానికి వారందరికీ వర్తింప చేయాల్సిన అవసరం లేదు. ఎందరో టాక్స్ పేయర్లు చెల్లిస్తున్న పన్నుల రూపంలో వచ్చి పడుతున్న నిధులను ఇలా ధనిక రైతులకు కూడా వర్తింపజేయడం సమంజసం కూడా కాదు. కానీ ఉచిత విద్యుత్ పథకంలో కనీసం సవరణ చేయాలన్నా కూడా ప్రభుత్వాధినేతలు జంకాల్సిన పరిస్థితి నెలకొంది. "ఉచితాలపై సమీక్ష" జరగాలని సాక్షాత్తు సుప్రీం కోర్టు చెప్పినా దానికి ఆచరణలో పెట్టేందుకు ఏ ఒక్క రాజకీయ పార్టీ సాహించలేని పరిస్థితి. ఉచిత విద్యుత్ ఒక్కటే కాదు.. రకరకాల కారణాలు, వర్గాల పేరిట కోట్లాది మందికి నగదు పంపిణీ పథకం కూడా ప్రజలను సోమరులను చేసేదే. కానీ, ఓట్ల వేటలో ప్రతీ రాజకీయ పార్టీ ఉచితాలను నమ్ముకుంటోంది. మొన్నటి కర్నాటక అసెంబ్లీ ఎన్నికల సమయానికి ఉచితాల పేరిట ఓట్ల వేట మరింత ముదిరిపోయింది. వచ్చే ఎన్నికల నాటికి ఇంకెన్ని ఉచితాలను చూడాల్సి వస్తుందోనని రకరకాల పన్నులను క్రమం తప్పకుండా కడుతున్న వేతన జీవులు, మధ్యతరగతి ఉద్యోగులు బెదిరిపోతూ చూస్తున్నారు.

ఈ అంశాన్ని పక్కన పెడితే, ఉచిత విద్యుత్ పథకం గురించి మాట్లాడిన రేవంత్ రెడ్డి.. తాజాగా 2000లో హైదరాబాద్ బషీర్‌బాగ్ కాల్పుల అంశాన్ని ప్రస్తావించారు. ఆనాటి కాల్పులకు అంతర్గత కారకుడు ముఖ్యమంత్రి కేసీఆర్ అని చెప్పేందుకు యత్నించారు. నిజానికి ఆనాడు కేసీఆర్ మంత్రి పదవిని కాంక్షించి భంగపడి.. దక్కిన డిప్యూటీ స్పీకర్ పదవిని ఆస్వాదించలేని తీవ్ర అసంతృప్తితో రగిలిపోతున్నారు. భవిష్యత్ రాజకీయానికి కొత్త పంథాను వెతుక్కుంటూ తెలంగాణ ఉద్యమ ప్రారంభ సన్నాహాలలో ఉన్నారు. అలాంటి అసంతృప్త నేత ఆనాడు రాజకీయ చాణక్యునిగా కొందరిచే కీర్తింపబడుతున్న నారా చంద్రబాబునాయుడుని ఏ మేరకు, ఏ మార్గంలో ప్రభావితం చేయగలడన్నది ఆలోచించాల్సిన ప్రశ్నే. 2000లో విద్యుత్ సంస్కరణలను శరవేగంగా అమలు చేస్తున్న సీఎంగా చంద్రబాబు దేశంలో అందరి దృష్టినీ ఆకర్షించారు. ఉత్తరాది రాష్ట్రాలు సంస్కరణలపై కనీసం ఆలోచన కూడా చేయని తరుణంలో చంద్రబాబు విద్యుత్ సంస్కరణలను అమలు చేస్తూ ఆనాటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ బోర్డు (ఏపీఎస్ఈబీ)ని మూడు ముక్కలు చేసి.. విద్యుత్ జనరేషన్, విద్యుత్ ట్రాన్స్‌మిషన్, విద్యుత్ డిస్ట్రిబ్యూషన్‌లను మూడు కార్పొరేషన్లుగా చేసింది చంద్రబాబు ప్రభుత్వం. ఈ ప్రక్రియ 1997 నుంచి 2000 దాకా కొనసాగింది. విద్యుత్ రంగాన్ని ప్రయివేటుపరం చేయడాన్ని ఆనాడు వామపక్షాలు గట్టిగా వ్యతిరేకించాయి. ప్రైవేటీకరణతో విద్యుత్ వినియోగదారులపై భారీగా భారం పడుతుందని ఆందోళన వ్యక్తం చేశాయి. అనుకున్నట్లుగానే 2000లో విద్యుత్ ఛార్జీలు భారీగా పెరిగాయి. దీన్ని కమ్యూనిస్టులు గట్టిగానే వ్యతిరేకించారు. పెద్ద ఎత్తున ఉద్యమానికి దిగారు. ఈ ఉద్యమంలో భాగస్వామిగా మారిన కాంగ్రెస్ పార్టీ ఉద్యమాలను కొనసాగించింది. అదే క్రమంలో ఆగస్టు 28, 2000న చలో అసెంబ్లీకి రాజకీయ పక్షాలు పిలుపునిచ్చాయి. హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాలలో అసెంబుల్ అయిన సీపీఎం, సీపీఐ, కాంగ్రెస్ శ్రేణులు అసెంబ్లీ వైపు ర్యాలీలుగా వస్తున్న క్రమంలో బషీర్‌బాగ్ ఉద్యమ కేంద్రంగా మారింది. అక్కడే కాల్పులకు తెగబడ్డాయి ఆనాటి పోలీసు బలగాలు. ఫలితంగా స్పాట్ ఇద్దరు.. ఆసుపత్రిలో మరికొందరు మరణించారు. ఈ కాల్పుల ఉదంతం చంద్రబాబు రాజకీయ చరిత్రలో మచ్చగా నిలిచింది అని చెప్పక తప్పదు. ఈ క్రమంలోనే ఆనాటి విపక్ష నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి రంగారెడ్డి జిల్లా చేవెళ్ళ నుంచి శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం దాకా పాదయాత్ర చేశారు. తాము అధికారంలోకి వస్తు రైతులకు ఉచితంగా విద్యుత్ అందిస్తామని ప్రకటించారు. ఈ ఉచిత హామీ అప్పుడప్పుడే గాడిలో పడుతున్న విద్యుత్ రంగానికి పెనుభారంగా పరిణమిస్తుందని సీఎం చంద్రబాబు సహా అధికారంలో వున్న వారంతా వాదించారు. భారమైన రైతులకోసం భరించాల్సిందేనన్న వైఎస్ఆర్ తాను ముఖ్యమంత్రి కాగానే తొలి ఫైలుగా ఉచిత విద్యుత్ పథకాన్ని ఆమోదించారు.

గత 19 ఏళ్ళుగా ఉచిత విద్యుత్ స్కీంకు అలవాటు పడిపోయారు రైతులు. రాష్ట్రం విడిపోయిన తర్వాత కూడా ఈ స్కీంని రెండు తెలుగు రాష్ట్రాలు కొనసాగిస్తూనే వున్నాయి. ఇపుడు రేవంత్ రెడ్డి అయినా మరొకరు అయినా ఉచిత విద్యుత్‌లో చిన్న మార్పు కూడా చేయలేని పరిస్థితి. ఆ సంగతి రాజకీయ పార్టీలన్నింటికీ తెలుసు. కానీ అందివచ్చిన అవకాశాన్ని ఏ రాజకీయ పార్టీ, ఏ రాజకీయ నాయకుడు వదులుకోడు. క్లారిటీతో ప్రకటన చేయలేకపోయిన రేవంత్ రెడ్డి.. అధికార బీఆర్ఎస్ నేతలకు చక్కని అంశాన్ని అందించారు. ఇపుడు క్లారిటీ ఇచ్చుకోవాల్సిన అగత్యాన్ని సొంత పార్టీ నేతలకు కల్పించారు. బీఆర్ఎస్ నాయకులు ఉచిత విద్యుత్‌పై రేవంత్ రెడ్డి కామెంట్లను ఇప్పుడే వదులుకోవు. ఇంకా చెప్పాలంటే వచ్చే ఎన్నికల ప్రచారంలో రేవంత్ రెడ్డి మాటల వీడియోలు రాష్ట్రవ్యాప్తంగా కొన్ని వేల స్క్రీన్స్‌పై ప్లే అవుతాయి. దీనిని తప్పించుకునేందుకు రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ నాయకులకు మరేదైనా పెద్ద అంశం దొరికితే తప్ప ఉచిత విద్యుత్‌పై బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకుల మధ్య మాటల తూటాలు ఇప్పట్లో ఆగవనే చెప్పాలి.

### ఎన్నికల వేళ...మెదక్ లో ఫ్రీ లైసెన్స...
# తాయిలాలు ప్రారంభించేసిన నేతలు

(మొదటిపేజీ తరువాయి)

యువతీ, యువకులు పెద్ద ఎత్తున్న ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ కి తరలివచ్చారు. ఇది గమనించిన ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి కూడా యువతకు డ్రైవింగ్ లైసెన్స్ ఇప్పించాలని ఫిక్స్ అయ్యారట.. మెదక్ ఎంపీగా ఉన్న కొత్త ప్రభకర్ రెడ్డిది కూడా ఇదే నియోజకవర్గం కావడం.. దీనికి తోడు వచ్చే ఎన్నికల్లో ఆయన ఇక్కడి నుంచి పోటీలో ఉండాలని అనుకుంటున్న నేపథ్యంలో.. ఎంపీ కొత్త ప్రభకర్ రెడ్డి ఒక అడుగు ముందుకు వేసి టూ వీలర్ లైసెన్స్ తో పాటు, ఫోర్ వీలర్ లైసెన్స్, దీనితో పాటు ఒక హెల్మెట్ కూడా ఇస్తాం అని ప్రకటించేశారు..ఇంకేముంది.. దుబ్బాక నియోజకవర్గ పరిధిలో ప్రస్తుతం ఉచిత లైసెన్స్ సందడి కొనసాగుతోంది. ప్రస్తుతం టూ వీలర్ లెర్నింగ్ లైసెన్స్ కు 300 రూపాయలు.. పర్మినెంట్ లైసెన్స్ కి 750 రూపాయలు ప్రభుత్వ ఫీజు ఉంది. అలాగే టూడఫోర్ వీలర్ లెర్నింగ్ లైసెన్స్ కు 450 రూపాయలు. పర్మినెంట్ లైసెన్స్ కి 1400 రూపాయల ఫీజు ఉంది. కాగా వీటికి అయ్యే ఖర్చును మొత్తం ఎమ్మెల్యే, ఎంపీనే చెల్లిస్తున్న నేపథ్యంలో యువత కూడా పెద్ద ఎత్తున తరలివచ్చి అప్లికేషన్లు ఇస్తున్నారు. ఇప్పటివరకు దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు కార్యాలయానికి 12 వేల దరఖాస్తులు రాగా, మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి కార్యాలయానికి 13,411 దరఖాస్తులు వచ్చాయిదుబ్బాక నియోజకవర్గ పరిధిలో జరుగుతున్న ఈ ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ మేళాను చూసిపక్క నియోజకవర్గాల ఎమ్మెల్యేలు,ఇతర నేతలు కూడా ఇదే బాటలో వెళ్లాలని ఫిక్స్ అయ్యారట.. మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి కూడా తన ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని యువతీ, యువకులకు ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ మేళాను ప్రారంభించారు..అక్కడ కూడా ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ మేళాకు యువత భారీగానే తరలివచ్చారు.. మరోవైపు రెండు రోజుల్లో సంగారెడ్డిలో మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర హ్యాండ్లూమ్ సంస్థ చైర్మన్ కూడా దీని ప్రారంభిస్తానని చెప్పారు. ఇలా పోను, పోను ఈ ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ మేళా ఉమ్మడి మెదక్ జిల్లా అంత వ్యాపించే అవకాశం ఉందని రాజకీయ నేతలు పేర్కొంటున్నారు.. ఎన్నికలు సమీపిస్తున్న వేళ అధికార, ప్రతిపక్ష నేతలు తమకు అందిస్తున్న ఈ ఆఫర్లు చూసి యువత కూడా మురిసిపోతోంది.. ఇప్పుడే ఇలా ఉందంటే.. భవిష్యత్తులో ఇంకెన్ని ఆఫర్లో అంటూ యువతీయువకులు ఫుల్ ఖుష్ అవుతున్నారు.

# ఫ్రీ కరెంట్ ఇచ్చి తీరుతాం

హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు

ప్రస్తుతం తెలంగాణ రాజకీయాలన్నీ రైతులకు ఉచిత విద్యుత్ అంశం చుట్టూనే తిరుగుతున్నాయి. ఈ విషయంపైనే గత కొన్ని రోజులుగా అధికార బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ నాయకుల మధ్య మాటల తూటాలు పేలుతున్నాయి. తానా సభల్లో రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ అంశంపై రేవంత్ మాటలపై బీఆర్ఎస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అదే సమయంలో తన మాటలను వక్రీకరించి ప్రచారం చేస్తున్నారంటూ రేవంత్ రెడ్డి అధికార పార్టీ ఆరోపణలను తిప్పికొడుతున్నారు. తాజాగా ఈ విషయంపై మరోసారి స్పందించారు టీపీసీసీ అధ్యక్షులు. ఈ మేరకు ఆసక్తికర ట్వీట్ చేశారు. 'కాంగ్రెస్ అధికారంలోకి వస్తుంది. 24 గంటలు ఉచిత కరెంటు ఇస్తుంది. కేసీఆర్ కరెంటు అవినీతిని అంతం చేస్తుంది' అని రేవంత్ రెడ్డి రాసుకొచ్చిరు. రైతులకు 24 గంటల కరెంట్ విద్యుత్‌పై జరుగుతోన్న ప్రచారాన్ని మరోసారి తిప్పికొట్టే ప్రయత్నం చేశారు రేవంత్. సీఎల్పీ నేత భట్టివిక్రమార్క ఈ అంశంపై స్పందించారు. ఉచిత కరెంట్ కాంగ్రెస్ పార్టీ పేటెంట్ అని స్పష్టం చేశారు. 'దేశంలో ఎక్కడ ఫ్రీ పవర్ ఇస్తున్నా అది కాంగ్రెస్ ఘనతే. బీఆర్ఎస్ లీడర్స్ గాలి మాటలు మాట్లాడుతున్నారు. కరెంట్ కష్టాలు రాకూడదనే విభజన టైమ్‌లో 53శాతం విద్యుత్ కేటాయించారు. ఇప్పుడున్న పవర్ ప్రాజెక్టులన్నీ కాంగ్రెస్ కట్టినవే. కేసీఆర్ ప్రభుత్వం వచ్చాక చేసిందేమీ లేదు ' అంటూ భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

### సుఖేష్‌కు కేటీఆర్
# లీగల్ నోటీసులు

(మొదటిపేజీ తరువాయి)

చేసిన ఈ ఆరోపణలు వెనక్కి తీసుకోకుంటే తీవ్రమైన పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని కేటీఆర్ హెచ్చరించారు. వెంటనే క్షమాపణ చెప్పాలని సుఖేశ్ లాయర్‌కు కేటీఆర్ తరుపు లాయర్ నోటీసులు పంపించారు. లేకుంటే పరువునష్టం కేసు వేస్తామని హెచ్చరించారు. ఈ మేరకు సుఖేశ్ తరఫు లాయర్ అనంత్ మాలిక్‌కు నోటీసు పంపారు. తెలంగాణ లెఫ్టినెంట్ గవర్నర్‌కు ఫిర్యాదు పేరుతో రాసిన లేఖను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. మనీలాండరింగ్ కేసులో తీహార్ జైల్లో ఉన్న సుఖేష్ చంద్రశేఖర్ మరోసారి కవితతో పాటు కేటీఆర్‌పై కూడా ఆరోపణలు చేస్తూ లేఖ విడుదల చేశారు. ఈ సారి నేరగా తెలంగాణ గవర్నర్ తమిళసై సౌందర్ రాజన్‌కు లేఖ రాశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత, మంత్రి కేటీఆర్‌పై సుఖేష్ చంద్రశేఖర్ మరో సంచలన లేఖ రాశారు. "నా వద్ద ఉన్న ఆధారాలు ఇవ్వాలని కవిత, కేటీఆర్ తరపు సన్నిహితులు ఒత్తిడి తెస్తున్నారు. కవితకు వ్యతిరేకంగా ఈడీకి ఇచ్చిన స్టేట్‌మెంట్లలోని ఎవిడెన్స్ ఇవ్వమని అడుగుతున్నారు. ఆధారాలు ఇస్తే రూ.100 కోట్ల నగదు, శంషాబాద్ వద్ద భూమి, అసెంబ్లీ సీట్ ఇస్తామని ఆశపెడుతున్నారు. దాదాపు 200 కోట్ల రూపాయల లావాదేవీలకు సంబంధించిన ఆధారాలు నా వద్ద ఉన్నాయి. కవితకు నాకు మధ్య జరిగిన వాట్సాప్ చాట్ అంతా రికార్డింగ్ ఉంది. ఈ ఆధారాలని ఇప్పటికే ఈడీకి 65 -బి సర్టిఫికెట్ రూపంలో ఇచ్చేశా. కవిత నుంచి రూ.15 కోట్ల నగదు తీసుకొని అరవింద్ కేజ్రీవాల్ తరపు వారికి అందజేశా. ఈ అంశాలపై సీబీఐ దర్యాప్తు చేయాలని కోరుతున్నా" అంటూ గవర్నర్ తమిళసైకు సుఖేష్ చంద్రశేఖర్ లేఖ రాశారు. ఈ లేఖ అంశం మీడియాలో విస్తృతంగా ప్రచారం జరగడంతో మంత్రి కేటీఆర్ స్పందించారు. సుఖేష్ తనపై ఆరోపణలు చేసినట్లుగా ఇప్పుడే తెలిసిందని.. ఇలాంటి వ్యక్తి గురించి తాను ఎప్పుడూ వినలేదన్నారు. అతనిపై న్యాయపరమైన చర్యలు తీసుకుంటాననని ప్రకటించారు. నోటెడ్ క్రిమినల్స్ ఇలాంటి ఆరోపణలు చేసనప్పుడు ప్రచారం చేసేటప్పుడు, పబ్లిష్ చేసేటప్పుడు అప్రమత్తంగా ఉండాలన్నారు. కల్వకుంట్ల కవిత, కేజ్రీవాల్ లపై ఆరోపణలు చేస్తూ చాలా సార్లు సుఖేష్ లేఖలు రాశారు కానీ.. కేటీఆర్ ప్రస్తావన మాత్రం ఎప్పుడూ చేయలేదు. తొలి సారి కేటీఆర్ ప్రస్తావన తెస్తూ లేఖ రాయడం సంచలనంగా మారింది.

### నియోజకవర్గంలో
# 100 మందికి రూ.లక్ష సాయం

(మొదటిపేజీ తరువాయి)

విడతలో భాగంగా? ఎంపికైన లబ్ధిదారులకు ఇవాళ్టి నుంచి చెక్కులను అందజేయనుంది. ప్రతి నియోజకవర్గానికి 300 మంది చొప్పున ఇవ్వనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 35,700 మందికి రూ.లక్ష సాయం అందనుంది. చెక్కులను స్థానిక ఎమ్మెల్యే చేతుల మీదుగా ఇవ్వనున్నారు. ఈ స్కీమ్ ను దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంచిర్యాల వేదికగా ముఖ్యమంత్రి కేసీఆర్ లాంఛనంగా ప్రారంభించారు. రూ. లక్ష సాయం కోసం రాష్ట్రవ్యాప్తంగా భారీగా దరఖాస్తులు వచ్చాయి. మొత్తం 5,28,862 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు వెల్లడించారు. వీటిని పరిశీలించిన తర్వాత... తొలి విడతలో భాగంగా ఎవరిని ఎంపిక చేయాలనే దాన్ని నిర్ణయించారు అధికారులు. ఇందులో భాగంగా... ఇవాళ లబ్ధిదారులకు చెక్కులను అందజేస్తారు. మరికొన్ని విడతల్లో అర్హులైన వారిన ఎంపిక చేస్తారు. జూలై 18 నుంచి మిగిలిన దరఖాస్తుల పరిశీలన ప్రారంభం కానున్నది. ఇదే విషయంపై ప్రభుత్వం ఇప్పటికే ప్రకటన చేసింది. విడతల వారీగా ప్రతి నెల 15వ తేదీన చెక్కులను అందజేస్తామని పేర్కొంది. ప్రతి నెల 5వ తేదీలోపు కలెక్టర్లు లబ్ధిదారుల జాబితాను ప్రభుత్వానికి పంపిస్తారు. ఇన్‌చార్జి మంత్రులు ధ్రువీకరించిన జాబితాలోని లబ్ధిదారులకు ప్రతి నెలా 15లోగా స్థానిక ఎమ్మెల్యేలు రూ.లక్ష ఆర్థికసాయం అందజేస్తారు. దరఖాస్తు ఫారంను ఏ ఆఫీసులోనూ, ఏ అధికారికి అందజేయాల్సిన అవసరం లేదు. లబ్ధిదారులు నెలరోజుల్లోగా తమకు నచ్చిన, కావాల్సిన పనిముట్లను, సామగ్రిని కొనుకోవాలని?. ఆ నిర్ణయాధికారం పూర్తిగా లబ్ధిదారులదేనని ప్రభుత్వం స్పష్టం చేసింది. సంకొనుగోలు చేసిన యూనిట్ల ఫొటోలను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది.

**స్కీమ్ మార్గదర్శకాలు?**

- లక్ష రూపాయ ఆర్థిక సాయం కోసం దరఖాస్తు చేసుకునేందుకు బీసీ కులవృత్తిదారులు, చేతివృత్తిదారులు అర్హులు అవుతారు.
- కుటుంబంలో ఒక్కరికి మాత్రమే వృత్తుల అభ్యున్నతికి ఆర్థిక సాయం అందిస్తారు.
- ఆయా కులాల పనిముట్ల కొనుగోలు, ఆధునీకరణ లేదా ముడిసరుకు కొనుగోలుకు మాత్రమే అందిస్తారు.
- దరఖాస్తుదారుల వయస్సు జూన్ 2 నాటికి 18 -55 ఏళు ఉండాలి.
- వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాల్లో 1.50 లక్షలు, పట్టణ ప్రాంతాల్లో రూ.2 లక్షలకు మించకూడదు.
- దరఖాస్తు తేదీ నుంచి గత 5 ఏండ్లలో ఏ ప్రభుత్వ శాఖ ద్వారా కూడా లబ్ధిపొందినవారు అర్హులు కారు.

ఇక 2017-18లో రూ.50 వేల ఆర్థిక సాయం పొందిన వారు ఈ స్కీమ్ కు అనర్హులు అవుతారు.

- జూన్ 20 తేదీ వరకు అర్హత కలిగిన వారి నుంచి దరఖాస్తులను స్వీకరించారు. రేషన్‌కార్డు, కుల, ఆదాయం ధ్రువీకరణ పత్రాలు, ఆధార్‌కార్డు, బ్యాంక్ పాస్‌బుక్, పాస్‌పోర్ట్ సైజ్ ఫొటో కూడిన దరఖాస్తులను స్వీకరించారు.

## సంపాదకీయం

# చంద్రుడిపై ఆధిపత్య అడుగులు

ఆర్టెమిస్ ప్రోగ్రాం లక్ష్యం చంద్రుడి మీదకు మనుషులు పంపించటం..చంద్రుడిని ఓ గేట్ వే టూ ది స్పేస్ గా తయారు చేయటం. అంటే భవిష్యత్తులో మనుషులు చేసే ప్రయోగాలకు భూమి కాకుండా చంద్రుడిని హాల్ట్ పాయింట్ గా మార్చటం. ఫైనల్ టార్గెట్ మిషన్ టూ మార్స్ ఆర్టెమిస్ గురించి ఈ వీడియోలో డిస్కస్ చేద్దాం. 2022 నవంబర్ లో ఆర్టెమిస్ 1 ప్రయోగం జరిగింది. ఎస్ఎల్ఎస్ రాకెట్ ద్వారా ఓరియాన్ క్యాప్యూల్ ను చంద్రుడి కక్ష్యలో ప్రవేశపెట్టారు. అది చంద్రుడు చుట్టూ తిరుగుతూ అనేక ఫోటోలు విలువైన ఇన్ఫర్మేషన్ సేకరించి తిరిగి భూమి మీదకు వచ్చింది. ఆర్టెమిస్ 2 లో నలుగురు ఆస్ట్రోనాట్స్ ను చంద్రుడి కక్ష్యలో ప్రవేశపెడతారు. చంద్రుడి చుట్టూ తిరుగుతూ పరిశోధనలు చేసి మళ్లీ వీళ్లు కూడా భూమి మీదకు తిరిగి వచ్చేస్తారు. ఈ ఆర్టెమిస్ 2 ను 2024లో అంటే నెక్ట్స్ ఇయర్ ప్రయోగించాలని నాసా ప్లాన్. ఇక ఆర్టెమిస్ 3 లో మనుషులు చంద్రుడి కక్ష్యలో తిరిగి వచ్చే యటం కాదు...చంద్రుడి మీద ల్యాండ్ అవుతారు...దాదాపు యాభై మూడేళ్ల తర్వాత..ఇది 2025లో చేయాలని నాసా ప్లాన్. ఆర్టెమిస్ 4 కూడా ప్లాన్ చేశారు దీంట్లో చంద్రుడి చుట్టూ లూనార్ గేట్ వే పేరుతో ఓ స్పేస్ స్టేషన్ తిరిగేలా ప్లాన్ చేశారు. ఇది 2028లో చేస్తారు. సో మొత్తం దశల వారీగా మనుషులను చంద్రుడి మీద దింపాలి..చంద్రుడి చుట్టూ తిరిగేలా ఓ స్పేస్ స్టేషన్ ను నిర్మించాలి. సో దట్ అది చంద్రుడి మీద రాకపోకలకు ఓ కేంద్రంగా పనిచేస్తుంది. క్లియర్ కదా.మన ఇస్రో చేపట్టిన చంద్రయాన్ మిషన్ నాలుగు దశల్లో ప్లాన్ చేశారు. మొదటి దశ లో చంద్రయాన్ 1 ను ప్రయోగించారు. 2008లో చంద్రయాన్ 1 ప్రయోగం జరిగింది. ఓ ఇంపాక్టర్ ప్రోబ్ చంద్రుడి మీద ఖనిజాలు ఏం ఉన్నాయో మ్యాప్ రెడీ చేసింది. దీన్నే మూన్ మినరాలజీ మ్యాపింగ్ అంటారు. సో దీని ద్వారా చంద్రుడి మీద వాటర్ కంటెంట్ ఉండేందుకు అవకాశం ఉందని చెప్పింది ఇస్రోనే. సాఫ్ట్ ల్యాండర్స్ అండ్ రోవర్స్ ని చంద్రుడి మీద ఇస్రో ప్రయోగిస్తోంది. అందులో భాగంగానే 2019లో చంద్రయాన్ 2 ను ప్రయోగించారు. చంద్రుడి మీద ఓ ల్యాండర్ ను సాఫ్ట్ ల్యాండింగ్ చేసి అందులో నుంచి ఓ రోవర్ ను బయటకు తీసుకువచ్చి చంద్రుడి సౌత్ పోల్ మీద ప్రయోగాలు చేయాలని. కానీ ఇది ఫెయిల్ అయ్యింది. అందుకే ఇదే పనిని మళ్లీ చేయటానికి 2023 జులై 13న మళ్లీ చంద్రయాన్ 3 ప్రయోగం చేసింది భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ. లాంఛ్ వెహికల్ మార్క్ 3 ఓ4 ద్వారా చంద్రుడి మీద ల్యాండర్ ను సాఫ్ట్ ల్యాండింగ్ చేసి రోవర్ ను నడిపించాలనేది ప్రస్తుతం నాసా ముందున్న లక్ష్యం చంద్రుడి మీద శాంపుల్స్ ను కలెక్ట్ చేయటం. 2025లో చంద్రయాన్ 4 ప్రయోగం ద్వారా చంద్రుడి పై రాత్రి సమయాల్లో బతికేందుకు అవకాశాలు ఎంత వరకూ ఏంటీ..లాంటివి శాంపుల్స్ కలెక్ట్ చేయటం చంద్రయాన్ 4 టార్గెట్. ఫేజ్ 3 లోనే చంద్రయాన్ 5 ప్రయోగం కూడా చేయాలనేది ప్లాన్. ఇది 2025–30ల మధ్యలో చేయాలనేది ఇస్రో టార్గెట్. చంద్రుడి మీద ఒకటి నుంచి ఒకటిన్నర మీటర్ల లోతుకు డ్రిల్లింగ్ చేసి శాంపుల్స్ టెస్ట్ చేయాలనేది మిషన్.: ఫేజ్ 4 లో భాగంగా 2030–35 మధ్యలో చంద్రయాన్ 6 ను ప్రయోగించి ఈ సేకరించిన శాంపుల్స్ ను భూమి మీదకు తిరిగి తీసుకువచ్చే ప్రక్రియ అన్న మాట. సో నాసా ఆర్టెమిస్ ప్రోగ్రామ్ లో 4 ఆర్టెమిస్ ప్రయోగాలు జరిగితే..ఇస్రో చంద్రయాన్ మిషన్ లో ఆరు చంద్రయాన్ ప్రయోగాలు జరుగుతున్నాయి. ఆర్టెమిస్ టార్గెట్ అంతా చంద్రుడి మీద హాల్ట్ పాయింట్స్ ఏర్పాటు, స్పేస్ స్టేషన్ ఏర్పాటు...అక్కడి నుంచి మార్స్ మీదకు ప్రయాణం చేసేందుకు అవకాశాలును ఏర్పాటు చేసేది అయితే...ఇస్రో చేస్తున్న చంద్రయాన్ అంతా రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ దిశగా సాగుతోంది. ఆర్టెమిస్ కమర్షియల్ ప్రోగ్రాం. చంద్రయాన్ కూడా కమర్షియలే అయినా రీసెర్చ్ ఓరియెంటెడ్. ఆర్టెమిస్ లో నాసా తో పాటు యూరోపియన్ స్పేస్ ఏజెన్సీ, కెనడియన్ స్పేస్ ఏజెన్సీ లాంటి దేశాలతో పాటు భారత్ లాంటి దేశాలు కూడా ఆర్టెమిస్ అకార్డ్స్ గా ఉన్నాయి. ఇస్రో మాత్రం జపాన్ స్పేస్ ఏజెన్సీ జాక్సా సహాయాన్ని మాత్రమే చంద్రయాన్ ప్రయోగాల కోసం తీసుకుంటుంది. సో ఇవి చంద్రుడి మీద ప్రయోగాలు చేస్తున్న నాసా, ఇస్రో మిషన్ ల కథ

## 'బైక్ పై స్టంట్ చేశాను.. పోలీసులు పట్టేసుకున్నారు

హైదరాబాద్– ప్రభాత సూర్యుడు

ఇటీవల కేబుల్ బ్రిడ్జపై బైక్తో స్టంట్స్ చేసిన యువకుడిని పోలీసులు పట్టుకుని, కౌన్సెలింగ్ ఇచ్చారు. 'నేను స్టంట్స్ చేయడంతో పోలీసులు బైక్కు చలానా వేశారు. కౌన్సెలింగ్ ఇచ్చారు. ఇకపై అలా చేయను. మీరు కూడా ఇలాంటివి చేయకండి' అని అతడు చెప్పిన వీడియోను సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు షేర్ చేశారు. స్టంట్స్ చేస్తే తమ సిసి కెమెరాలు పట్టేస్తాయని, ఇలాంటి చర్యలకు పాల్పడి ప్రాణాల మీదికి తెచ్చుకోవద్దని పోలీసులు సూచించారు.?

## పశువైద్య కళాశాలలో అధ్యాపకుల ధర్నా

రాజేంద్రనగర్– ప్రభాత సూర్యుడు

రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని పశువైద్య కళాశాలలో మూడవరోజు లంచ్ టైంలో అధ్యాపకులు ధర్నా నిర్వహించారు. రాజేంద్రనగర్ పశు వైద్య విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న ప్రొఫెసర్లను నిబంధనలకు విరుద్ధంగా బదిలీ చేశారని, కుల వివక్ష పూరిత బదిలీలను రద్దు చేసేంతవరకు నిరసన కొనసాగిస్తామని అధ్యాపకులు తెలపగా ఇప్పటివరకు ఈ ఘటనపై కాలేజీ అసోసియేట్ డిన్ స్పందించలేదు

## భక్తిశ్రద్ధలతో ఘటాల ఊరేగింపు

హైదరాబాద్– ప్రభాత సూర్యుడు

ఆషాఢమాస అమ్మవారి బోనాల ఉత్సవాలలో భాగంగా జియాగూడ ఇందిరానగర్ లోని చారిత్రక నల్లపోచమ్మ, ముత్యాలమ్మ దేవాలయంలో ఒగ్గు కళాకారులచే మైలపోల్ పూజ, గంగతెప్ప పూజ కార్యక్రమాలు నిర్వహించారు. శుక్రవారం రాత్రి ఏ రామ్మోహన్ గురుస్వామి నేతృత్వంలో ఘటు పూజ, అనంతరం ఘటాల ఊరేగింపు ప్రక్రియ నిర్వహించారు. పురవీధుల్లో కొనసాగిన అమ్మవారి పటాలకు స్థానిక భక్తులు వాడవాడలా హారతులిచ్చి ఘనస్వాగతం పలికారు నల్లపోచమ్మ, ముత్యాలన్మ్య దేవాలయ కమిటీ, ఆదిజాంబవ సంక్షేమ సంఘాల సంయుక్తాధ్వర్యంలో కొనసాగుతున్న ఘటాల ఊరేగింపు కార్యక్రమంలో ఉత్సవ నిర్వాహకులు రామ్మోహన్ గురుస్వామి, కేశవ్, శేఖర్, సురేష్, అఖిల్, ఒగ్గు కళాకారులు, భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## క్యాజ్వల్ గా జరిగిందంతే

హైదరాబాద్– ప్రభాత సూర్యుడు

సెక్యూరిటీ సిబ్బందిని ఫోటోషూట్ల కోసం ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి వాడుకోవడంపై వివాదం చెలరేగిన విషయం తెలిసిందే. ఆయనకు తెలంగాణ ప్రభుత్వం కల్పించిన వై కేటగిరి సెక్యూరిటీతో ఫోటోషూట్లకు ఉపయోగించడంపై ప్రత్యర్థి పార్టీల నుంచి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అలాగే ఆయన ఫోటోషూట్కి సంబంధించిన వీడియో కూడా గరువారం ట్రోల్ అయింది. ఈ నేపథ్యంలో ఆ వీడియోపై ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి వివరణ ఇచ్చారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ 'నరేంద్రమోదీ లెక్క కావాలని వీడియో తీసుకోలేదు. క్యాజ్వల్గా నడుచుకుంటూ వస్తుంటే మొబైల్లోని స్నాప్చాట్లో అక్కడి స్నేహితులు తీశారు. ఎవరినో ఇబ్బంది పెట్టడానికి కాద'న్నారు.

### ప్రకృతిని కాపాడుకుందాం..

# పర్యావరణాన్ని పరిరక్షించుకుందాం

(మొదటిపేజీ తరువాయి)

న్యూయార్క్లోని ఐక్యరాజ్యసమితి ప్రపంచ పర్యాటక సంస్థ ఆధ్వర్యంలో ఐక్యరాజ్యసమితి హైలెవల్ పొలిటికల్ ఫోరం వేదికగా జరిగిన సదస్సులో కేంద్ర పర్యాటక శాఖ మంత్రి శ్రీ జి.కిషన్ రెడ్డి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.. ఈ సమావేశంలో భారతదేశం తరపున పాల్గొనడం గర్వంగా ఉందన్న కిషన్ రెడ్డి.. సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను చేరుకునే క్రమంలో గత దశాబ్ద కాలంగా ఆర్థిక, సామాజిక, పర్యావరణ స్థిరత్వమే ప్రధాన ఎజెండాగా చేపట్టిన పాలసీలు, ప్రాధాన్యతలతో భారతదేశం సాధిస్తున్న ప్రగతిని వివరించారు. గత పదేళ్లుగా పర్యావరణ సుస్థిరత కోసం మోదీ సర్కారు చేస్తున్న కృషి కారణంగా.. నేడు టూరిజం వర్కింగ్ గ్రూప్ సమావేశాలకు ఎజెండా నిర్దేశించడంతోపాటు ముందుండి విజయవంతంగా నడిపామని కేంద్ర పర్యాటక మంత్రి వివరించారు. జీ–20 ప్రెసిడెన్సీ ద్వారా పర్యాటక వర్కింగ్ గ్రూపు సమావేశాల నిర్వహణతోపాటుగా గోవాలో గత నెలలో జరిగిన జీ20 సభ్యదేశాలు, ఆతిథ్య దేశాల పర్యాటక మంత్రుల సమావేశంలో ఏకగ్రీవంగా 'గోవా రోడ్ మ్యాప్'కు ఆమోదం తెలిపిన విషయాన్నీ కిషన్ రెడ్డి ప్రస్తావించారు. ఈ గోవా రోడ్ మ్యాప్లో.. గ్రీన్ టూరిజం (సుస్థిర, బాధ్యతా యుతమైన, హరిత పర్యాటకాన్ని ప్రోత్సహించడం ద్వారా సరైన ఫలితాలను సాధించడం), డిజిటలైజేషన్ (పర్యాటక రంగంలో సుస్థిరత, సమగ్రతను సాధించేందుకు డిజిటలైజేషన్ ద్వారా ఓ ఫ్రేమ్వర్క్ను ఏర్పాటుచేసుకోవడం), స్కిల్స్ (యువత నైపుణ్యాలకు పదునుపెడుతూ పర్యాటక రంగంలో ఉపాధి, వ్యాపార సామర్థ్యాన్ని పెంచేలా చర్యలు), టూరిజం ఓఓఇబ (పర్యాటక రంగంలోని ఓఓఇలకు, స్టార్టప్లకు, ప్రైవేటు రంగానికి సరైన ప్రోత్సాహాన్ని అందిస్తూ.. సృజనాత్మకతకు పెద్దపీట వేయడం), డెస్టినేషన్ మేనేజ్మెంట్ (గమ్యస్థానాల్లో అవసరమైన నిర్వహణ విషయంలో వ్యూహాత్మకంగా వ్యవహరించడంపై పునరాలోచన తద్వారా సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను చేరుకునేందుకు సమగ్రమైన విధానంతో ముందుకెళ్లడం) అనే ఐదు కీలకమైన అంశాలపై ఏకగ్రీవంగా ఆమోదించిన విషయాన్ని కేంద్రమంత్రి గుర్తుచేశారు. గోవా రోడ్ మ్యాప్ ద్వారా.. ప్రత్యక్షంగా, సానుకూలంగా సుస్థిరాభివృద్ధి లక్ష్యాల సాధన దిశగా అడుగులు పడ్డాయన్నారు. ప్రధానమంత్రి శ్రీ నరేంద్రమోదీ గారి ఆలోచనల మేరకు.. ఘనమైన భారతదేశ చరిత్ర, సంస్కృతి, వారసత్వం కేంద్రంగా పర్యాటకాన్ని మరింతగా అభివృద్ధి చేసేందుకు ప్రపంచస్థాయి మౌలికవసతుల కల్పనతో ముందుకెళు తున్నట్లు కిషన్ రెడ్డి తెలిపారు.

పర్యాటకాన్ని ప్రోత్సహిం చడంతోపాటు, వారసత్వాన్ని కాపాడు కునేందుకు.. వివిధ దేశాలతో కలిపి థీమ్ బేస్డ్.. బుద్ధిస్ట్ సర్క్యూట్, రామాయణ సర్క్యూట్, హిమాలయన్ సర్క్యూట్, హెరిటేజ్ సర్క్యూట్ మొదలైన వాటిని అభివృద్ధి చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. భారత ప్రభుత్వం రూపొందించిన నూతన జాతీయ పర్యాటక విధానం ముసాయిదాలో ఇలాంటి వాటికి సరైన ప్రాధాన్యత కల్పించామన్నారు. ఈ విధానం అమల్లోకి వచ్చిన తర్వాత భారత్తోపాటు ప్రపంచ పర్యాటకానికి కూడా ఎంతో సానుకూల ఫలితాలను అందిస్తుందన్నారు. ప్రకృతితో అనుసంధానమైన జీవన విధానం వంటివి భారతదేశంలో పర్యాటకాభివృద్ధికి సానుకూలమైన అంశాలన్నారు. భారతదేశ సంప్రదాయ వైద్యమైన ఆయు ర్వేద, యోగ, నేచురోపతి వంటివన్నీ.. ప్రకృతితో మమేకమైన జీవించాలన్న ఆలోచనను ప్రతిబింబిస్తాయని కిషన్ రెడ్డి గుర్తుచేశారు. 'ప్రపంచమంతా ఒకే కుటుంబం' అనే భారతీయ జీవన విధానాన్ని దృష్టిలో ఉంచుకుని.. రానున్న రోజుల్లో ప్రకృతి, పర్యావరణ పరిరక్షణ దిశగా మరిన్ని చర్యలు చేపట్టనున్నట్లు ఆయన వెల్లడించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇటీవలే.. పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యతగా జీవనవిధానాన్ని మార్చుకోవాల్సిన ఆవశ్యకతను గుర్తుచేసే ఉద్దేశంతో.. మిషన్ లైఫ్ (ఒతిఈఇ ? లైఫ్స్టయిల్ ఫర్ ఎన్విరాన్మెంట్) ను ప్రారంభించిన విషయాన్ని గుర్తు చేసిన భారత పర్యాటక మంత్రి.. ప్రజలతోపాటు పర్యాటకులు కూడా చిన్న ఆలోచనలు, చిన్న మార్పుల ద్వారా పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావొచ్చన్నారు.

పర్యావరణ స్పృహతోపాటు పర్యాటకానికి సరైన గుర్తింపును తీసుకొచ్చే లక్ష్యంతో పాఠశాలలు, కాలేజీలు, విశ్వవిద్యాలయాల్లో.. 'యువ టూరిజం క్లబ్'లను ఏర్పాటు చేశామన్నారు. తర్వాతి తర్వాతమైన భారతపౌరుల్లో పర్యాటక, పర్యావరణ స్పృహను ప్రోత్సహించేందుకు ఏర్పాటు చేసిన ఈ క్లబ్స్ ద్వారా సానుకూల ఫలితాలు కనబడుతున్నాయన్నారు. 2030 నాటికి పూర్తిచేసేలా నిర్దేశించుకున్న సుస్థిరాబి ,వృద్ధి లక్ష్యాలను చేరుకునే క్రమంలో ఇప్పటివరకు సాధించిన ప్రగతిని కూడా సమావేశంలో సమీక్షిం చారు. పర్యాటక రంగ సుస్థిరత, సమగ్రత లక్ష్యాల ప్రాధాన్యతతో భారత ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను చూసేందుకు 'మీరంతా భారత్ కు రండి' అని ఈ సందర్భంగా కిషన్ రెడ్డి వారిని ఆహ్వానించారు. ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ అధ్యక్షుడు సాబా కొరోశీ, ఐక్యరాజ్యసమితి ఆర్థిక, సామాజిక మండలి అధ్యక్షురాలు లాషెజరా స్టోయేవాతోపాటుగా.. వివిధ దేశాల పర్యాటక మంత్రులు, ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు, ప్రపంచ పర్యాటక రంగ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# టమాటా బాటలో కందిపప్పు

(మొదటిపేజీ తరువాయి)

పెరుగుతున్నాయి, ఈ సంవత్సరంలో 10%పైగా పెరిగాయి. దేశంలోని కొన్ని ప్రాంతాల్లో సరఫరా లేకపోవడం, తక్కువ ఉత్పత్తి, రుతుపవనాల ఆలస్యం కారణంగా టొమాటో రేటు కిలోకు రూ. 150 వరకు పలుకుతోంది.ఈ ఏడాది మే నెలలో 4.31 శాతంగా ఉన్న అఖఎ ఇన్ఫ్లేషన్ రేట్ జూన్ నెలలో 4.81 శాతానికి ఎగబాకింది. కందిపప్పు సహా ఇతర పప్పు దినుసుల రేట్లు భారీగా పెరగడమే జూన్ నెలలో ద్రవ్యోల్బణం పెరగడానికి ప్రధాన కారణం. ఈ ఏడాది మే నెలలో 6.56 శాతంగా ఉన్న పప్పుధాన్యాల ద్రవ్యోల్బణం, జూన్లో భారీగా పెరిగి 10.53 శాతానికి చేరింది. ఆకుకూరలు ఢ కూరగాయల ద్రవ్యోల్బణం ఈ ఏడాది మే నెలలో -8.18 శాతంగా ఉంటే, జూన్లో -0.93 శాతానికి చేరింది. ఈ ఇండెక్స్లో.. టమోటాలు సహా కూరగాయల రేట్లను దాటి పప్పులు పెరిగాయి. కాబట్టి, పప్పులను "మోస్ట్ ఎక్స్పెన్సివ్ ఫుడ్ ఐటెమ్"గా లెక్కించొచ్చు. ఇప్పటికే పెరిగిన, పెరుగుతూనే ఉన్న కూరగాయల ధరలు హౌస్హోల్డ్ బడ్జెట్లను దెబ్బ తీశాయి. వాటికి ఇప్పుడు పప్పులు తోడవుతున్నాయి.వర్షాకాలం వచ్చేసరికి కూరగాయల ధరలు ఎక్కువగా ఉండడం సాధారణంగా జరిగే విషయమే. అయితే, ఈ ఏడాది పల్సెస్ రేట్లు దాదాపు 10% పెరిగాయి.

రేటింగ్ ఏజెన్సీ క్రిసిల్ లెక్క ప్రకారం, గత ఐదు నెలల్లో పప్పుల ద్రవ్యోల్బణం దాదాపు రెట్టింపు అయింది. కూరగాయలు, పప్పులే కాదు... బియ్యం, గోధుమల రేట్లు కూడా కొండ మెట్లెక్కుతున్నాయి. ఇటీవలి నెలల్లో బియ్యం ధర 10%, గోధుమల రేటు 12% పెరిగాయి. ఇవన్నీ కలిసి భారతీయ భోజనాన్ని ఖరీదైన ఆహారంగా మార్చాయి. మన దేశంలో, బ్యాలెన్స్డ్ డైట్లో పప్పులు ఒక భాగం. ప్రాంతాలతో సంబంధం లేకుండా, భారతీయులందరికీ తక్కువ ఖర్చుతో ప్రోటీన్స్ అందిస్తాయివి. వివిధ ప్రభుత్వాల మధ్యాహ్న భోజనం పథకాలు, ఇతర ఆహార కార్యక్రమాల్లో పప్పు కనిపించకుండా ఉండదు. అలాంటి పప్పు ఇప్పుడు జనాన్ని తిప్పలు పెడుతోంది.కూరగాయల ద్రవ్యోల్బణం తాత్కాలికం. వాతావరణం కుదుటపడితే కాయగూరల రేట్లు తగ్గుతాయి. కానీ పల్సెస్ ఇన్ఫ్లేషన్ శాశ్వతంగా మారే సిగ్నల్స్ కనిపిస్తున్నాయి.

ఫుడ్ ఇన్ఫ్లేషన్ బాస్కెట్లో పప్పుల వాటా 6%. వీటి రేట్లు పెరుగుతున్నాయంటే, జనం జేబులకు ఉన్న చిల్లు పెరిగి పెద్దదవుతోందని అర్థం.జూన్ ఇన్ఫ్లేషన్ రేట్లో... మసాలా దినుసుల ద్రవ్యోల్బణం మే నెలలోని 17.90 శాతం నుంచి జూన్లో 19.19 శాతానికి పెరిగింది. మే నెలలో 8.91 శాతంగా ఉన్న పాలు ఢ అనుబంధ ఉత్పత్తుల ధరలు 8.56 శాతానికి చేరాయి. ఆహార ధాన్యాలు ఢ సంబంధిత ఉత్పత్తుల ద్రవ్యోల్బణం మే నెలలో 12.65 శాతంగా ఉంటే, జూన్లో 12.71 శాతంగా నమోదైంది. అయితే, ఆయిల్ ఢ ఫ్యాట్స్ ఇన్ఫ్లేషన్ మేలో -16.01 శాతం నుంచి జూన్లో -18.12 శాతానికి తగ్గింది. చక్కెర ఇన్ఫ్లేషన్ రేటు 3 శాతంగా ఉంది, ఇది గత నెలలో 2.51 శాతంగా ఉంది.

# ఎన్డీయే సమావేశానికి పవన్...?

కాకినాడ– ప్రభాత సూర్యుడు

కాంగ్రెస్ పార్టీ బలోపేతం అయ్యే అవకాశం ఉన్నట్లు సర్వేలు చెప్తున్నాయి. ఇటీవల జరిగిన ఎన్నికల్లో కర్ణాటకలో కాంగ్రెస్ విజయకేతనం ఎగురవేసింది. ఈ పరిణామాలు బీజేపీకి కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. ఒకవైపు కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలో విపక్షాలన్నీ ఏకమవుతుండటం.. వరుస మీటింగ్లు పెట్టుకోవడం తెలిసిందే. బీజేపీని గద్దె దించేందుకు జాతీయ స్థాయిలో విపక్షాలను ఏకతాటిపైకి తీసుకువచ్చేందుకు కాంగ్రెస్ నాయకత్వం వహిస్తుంది. ఇదే తరుణంలో బీజేపీ కూడా ఎన్డీఏ కూటమి బలం చూపాలని భావించింది. తామేం బలహీనం కాదని చాలా స్ట్రాంగ్గా ఉన్నామని చూపేందుకు ఎన్డీఏ భాగస్వామ్య పార్టీల మీటింగ్ నిర్వహించాలని డిసైడ్ అయ్యింది. ఇందులో భాగంగా ఈనెల 18న ఢిల్లీ వేదికగా ఈ మీటింగ్ జరగనుంది. అయితే ఈ సమావేశానికి ఎన్డీఏ భాగస్వామ్య పార్టీలను మాత్రమే ఆహ్వానిస్తుందా? లేక గతంలో మిత్రపక్షాలుగా ఉన్న పార్టీలను కూడా ఆహ్వానిస్తుందా అనేదానిపై ఆసక్తికర చర్చ జరుగుతుంది. ఇకపోతే ఈ ఎన్డీఏ భాగస్వామ్య సమావేశానికి తెలుగు రాష్ట్రాల్లో మిత్రపక్షమైన జనసేనను ఆహ్వానిస్తుందా? లేక అధికారంలో లేదని పక్కన పెడుతుందా అనేదానిపై ఆసక్తికర చర్చ జరుగుతుంది. ఇప్పటికే తెలుగు రాష్ట్రాల్లో కేంద్రంలోని ప్రముఖులు పర్యటించారు. కానీ ఆ పర్యటనలో జనసేనను ఆహ్వానించడం కానీ పవన్ కల్యాణ్తో భేటీ అవ్వడం వంటి పరిణామాలు చాలా అరుదుగానే కనిపించాయి.

మరి ఈ ఎన్డీయే సమావేశంలో పవన్ పాత్ర ఎలా ఉండబోతుంది అనేదానిపై ఉత్కంఠ రేపుతోంది.దేశవ్యాప్తంగా బీజేపీకి వ్యతిరేకంగా విపక్షాలు ఏకమవుతున్న వేళ ఈ నెల 18న ఢిల్లీలోని అశోకా హోటల్ వేదికగా ఎన్డీయే పక్షాల భేటీ జరగబోతోంది. ఈ భేటీతో ఎన్డీఏ సత్తా ఏమిటో కాంగ్రెస్ సారథ్యంలోని విపక్షాలకు చూపించాలని బీజేపీ వ్యూహరచన చేస్తోంది. ఇందులో భాగంగా మిత్రపక్షాలతో సమావేశం కావాలని నిర్ణయించింది. ఇదే సమయంలో వచ్చే ఎన్నికల్లో ఎలా ముందుకు వెళ్లాలి..గతంలో మిత్రపక్షాలుగా ఉన్న పార్టీలను కలుపుకుని ముందుకు వెళ్లాలా? లేక ప్రస్తుతం ఉన్న భాగస్వామ్య పార్టీలతోనే ఎన్నికలకు వెళ్లాలా అనేదానిపై చర్చించే అవకాశం కనిపిస్తోంది. అయితే తెలుగు రాష్ట్రాల్లో ఏ పార్టీకి ఎన్డీఏ భాగస్వామ్య సమావేశానికి హాజరుకావాలని ఆహ్వానం వచ్చిందో అన్నది సస్పెన్స్గా మారింది. ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లో బీజేపీకి మిత్ర పక్షంగా జనసేన పార్టీ ఉంది. అయితే ఈ పార్టీని ఎన్డీఏ భాగస్వామ్య సమావేశానికి ఆహ్వానిస్తుందా లేదా అన్నది ఉత్కంఠగా మారింది. గతంలో 2014–2019 సమయంలో జరిగిన ఎన్డీఏ భాగస్వామ్య పార్టీల సమావేశానికి నాడు జనసేన అధినేత పవన్ కల్యాణ్ను ఆహ్వానించింది. అయితే నాడు ఉన్న బంధాలు నేడు అంతగా లేవనే ప్రచారం జరుగుతుంది. నాడు బీజేపీతో జనసేనకు మంచి సంబంధాలు ఉన్నాయని నేడు అవి అంతగా లేవనే ప్రచారం ఉంది. పవన్ కల్యాణ్ ఏపీలోని బీజేపీ నాయకత్వంతోపాటు బీజేపీ అగ్రనాయకత్వంపైనా అసహనంతో ఉన్నట్లు తెలుస్తోంది. ఇందుకు రెండు కారణాలున్నాయి.

వైసీపీతో తెగదెంపులు తెంచుకోకపోవడం ఒకటి అయితే ఏపీలోని బీజేపీ తమకు అనుకూలంగా లేకపోవడం మరోకారణం. అంతేకాదు బీజేపీ అగ్రనాయకత్వం పవన్ కల్యాణ్కు రూట్ మ్యాప్ ఇవ్వకపోవడం మరోకారణంగా జనసేన చెప్తోంది. ఈ పరిణామాలు బీజేపీ అధిష్టానం, జనసేన పార్టీల మధ్య కొంత గ్యాప్ రావడానికి కారణమయ్యాయనే ప్రచారం కూడా లేకపోలేదు. 2014ఎన్నికల్లో జనసేన పార్టీ టీడీపీ, బీజేపీకి మద్దతు ఇచ్చింది. ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీ చేయకుండా అటు బీజేపీ ఇటు టీడీపీ అభ్యర్థులకు ఓటెయ్యాలని పవన్ కల్యాణ్ పార్టీ కార్యకర్తలకు, అభిమానులకు పిలుపునిచ్చారు. పవన్ కల్యాణ్ మద్దతుతో ఇటు రాష్ట్రంలో టీడీపీ అటు కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చింది. ఎన్డీఏ మిత్రపక్షంగా పవన్ కల్యాణ్ కొనసాగారు. 2014–19హయాంలో ఎన్డీఏ భాగస్వామ్య పార్టీల సమావేశానికి జనసేన అధినేత పవన్ కల్యాణ్కూడా హాజరయ్యారు. అనంతరం జరిగిన రాజకీయ పరిణామాల నేపథ్యంలో ఈ పొత్తులు వికటించాయి. పట్టుమని మూడేళ్లు కూడా నిలవలేదు. టీడీపీ,బీజేపీల మధ్య పొత్తు చెడింది. 2019 ఎన్నికల్లో జనసేన సైతం ఎన్డీఏ నుంచి బయటకు వచ్చేసింది. 2019 ఎన్నికల్లో జనసేన, టీడీపీ,బీజేపీలు విడివిడిగా పోటీ చేశాయి. ఆ ఎన్నికల్లో చావుతప్పి కన్నులొట్టబోయాయి. అనంతరం బీజేపీకి మళ్లీ జనసేన దగ్గరైంది. పొత్తు పెట్టుకుంది. అప్పటి నుంచి బీజేపీ మిత్రపక్షంగా జనసేన పార్టీ కొనసాగుతుంది. అయితే ఇటీవల జరిగిన ఎన్డీఏ భాగస్వామ్య పార్టీల సమావేశానికి పవన్ కల్యాణ్ను ఆహ్వానించిన సందర్భాలు లేవు అనే తెలుస్తోంది. జనసేన ఏపీలో అధికారంలో లేని పార్టీ కావడం ఒకటి అయితే కనీసం ఒక ఎంపీ కూడా లేరు. ఈ పరిణామాలతో పవన్ కల్యాణ్ను ఎన్డీఏ భాగస్వామ్య సమావేశాలకు ఆహ్వానించలేదనే ప్రచారం ఉంది. అయితే ఇప్పుడు సీన్ రివర్స్ అయ్యింది. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ బీజేపీని ముచ్చెమటలు పట్టిస్తుంది. ఇలాంటి తరుణంలో విపక్షాలకు ధీటుగా ఎన్డీఏ సిద్ధం కావాలని నిర్ణయించింది. ఈ మేరకు మిత్రపక్షాలతో భేటీ అయ్యి భవిష్యత్ కార్యచరణపై చర్చించాలని తీర్మానించింది. అయితే ఈ భేటీకి జనసేనాని ఆహ్వానం అందిందా?లేదా అనేది ఆసక్తికరంగా మారింది. ఎన్డీఏ భాగస్వామ్య సమావేశానికి ఆహ్వానం పంపినట్లు అటు బీజేపీ అగ్రనాయకత్వం కానీ ఇటు అందింది అని జనసేన పార్టీకానీ ఎలాంటి క్లారిటీ ఇవ్వకపోవడం రాజకీయ వర్గాల్లో చర్చకు దారి తీసింది.ప్రస్తుతం ఏపీలో బీజేపీ బలహీనంగా ఉంది. కానీ జనసేన మాత్రం దూసుకెళ్తుంది. పవన్ కల్యాణ్ ఏదోఒక అంశంపై బాంబు పేల్చడంతో ఏపీ రాజకీయం పవన్ వర్సెస్ జగన్గా మారిపోయింది. ఈక్రమంలో బీజేపీకి ఊపు రావాలంటే అందుకు పవన్ కల్యాణ్తో కలిసి నడిస్తేనే మంచిదని బీజేపీ నాయకత్వం భావిస్తోంది. ఇందులో భాగంగా ఎన్డీఏ భాగస్వామ్య పార్టీల సమావేశానికి పవన్ కల్యాణ్ను ఆహ్వానిస్తే తమకే మంచిదని ఏపీ బీజేపీ భావిస్తోంది. ఇప్పటి వరకు ఆహ్వానం అందలేదు. అయితే గురువారం బీజేపీ అధ్యక్షురాలిగా దగ్గుబాటి పురంధేశ్వరి బాధ్యతలు చేపట్టనున్నారు.

దగ్గుబాటి పురంధేశ్వరిపై ఒత్తిడి పెంచి పవన్ కల్యాణ్కు ఆహ్వానం అందేలా చేస్తారనే ప్రచారం జరుగుతుంది. ఎన్డీఏ భాగస్వామ్య పార్టీల సమావేశానికి ఆహ్వానం పంపాలని బీజేపీ హైకమాండ్కు కొత్త చీఫ్ ద్వారా ప్రతిపాదన పెట్టిద్దామనే చర్చ ఏపీ బీజేపీలో జరుగుతున్నట్లు తెలుస్తోంది. అంతేకాదు పవన్ కల్యాణ్సైతం బీజేపీపై అసంతృప్తితో ఉన్నప్పటికీ బీజేపీకి దగ్గరయ్యేలానే వ్యాఖ్యలు చేస్తున్నారని ఆ పార్టీలో చర్చ జరుగుతుందట. పవన్ చేస్తున్న ప్రతీ విమర్శల్లో తనకు కేంద్రం ఇచ్చిందని చెప్పుకుంటున్నారు. అంటే కేంద్రంతో తనకు సత్సంబంధాలు ఉన్నాయి అని పవన్ కల్యాణ్ ప్రజలకు సంకేతాలిస్తున్నారు.

ఇంతలా వ్యవహరిస్తున్న పవన్ కల్యాణ్కు ఆహ్వానం పంపిస్తే రాష్ట్రంలో బీజేపీ బాగుటుందని.. వచ్చే ఎన్నికల్లో ఉనికిని కాపాడుతుందని కాషాయదళం భావిస్తుంది. మరి బీజేపీ అగ్రనాయకత్వం ఈ విషయంలో ఎలా స్పందిస్తుందో చూడాలి.

## టిపిసిసి క్యాంపేనింగ్ ఎగ్జిక్యుటివ్ మెంబర్‌గా బింగి దేవదాస్ గౌడ్



ఎగ్జిక్యుటివ్ మెంబర్‌గా నియమితులైన బింగి దాస్ గౌడ్

**అబ్దుల్లాపూర్‌మెట్ – ప్రభాత సూర్యుడు** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రేస్ కమిటీ క్యాంపేనింగ్ ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా అబ్దుల్లాపూర్‌మెట్ మండలం లష్కర్‌గూడ గ్రామానికి చెందిన బింగి దేవదాస్ గౌడ్ నియమితులయ్యారు. ఈ మేరకు ఏఐసిసి ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్ ఉత్తర్వులు జారీచేశారు. బింగి దేవదాస్ గౌడ్ ప్రస్తుతం రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్‌మెట్ మండల జెడ్‌పిటిసిగా ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఈ సందర్భంగా దేవదాస్ గౌడ్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో టిపిసిసి క్యాంపేనింగ్ కమిటీలో ఎగ్జిక్యూటివ్ సభ్యునిగా అవకాశం కల్పించిన టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డికి, మధుయాష్కి గౌడ్‌కు, యంపి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి, మాజీ ఎంఎల్ఏ మల్‌రెడ్డి రంగారెడ్డిలకు ధన్యవాదాలు తెలియజేశారు. తనకు అప్పగించిన భాద్యతలను సవర్థవంతంగా నిర్వహిస్తూ, కాంగ్రేస్ పార్టీ అభివృద్ధికి కృషిచేస్తానని తెలిపారు. తన నియమకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా కృతగ్ఞతలు తెలియాజేశారు.

## కరెంటు కోతలతో రోడ్డు ఎక్కిన రైతులు

**సూర్యాపేట – ప్రభాత సూర్యుడు :** సూర్యాపేట జిల్లా నూతనకల్ మండంలలో గత నాలుగు రోజులుగా విద్యుత్ అందించడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని నూతనకల్ సబ్ స్టేషన్ ముందు రైతులు ఆందోళన చేపట్టారు. సబ్ స్టేషన్ లో ఏ ఒక్క అధికారి కూడా అందుబాటులో లేకపోవడంతో ఆగ్రహించిన రైతులు నూతనకల్ ప్రధాన రహదారిపై బైఠాయించి ధర్నా నిర్వహించారు. 24 గంటల విద్యుత్ అందిస్తున్నామని ప్రగల్బాలు పలుకుతున్న ఈ ప్రభుత్వం కనీసం ఎనిమిది గంటలు కూడా విద్యుత్ అందించడం లేదని రైతులు తమ ఆవేదన వ్యక్తం చేశారు.

## క్షీణించిన పారిశుద్ధ్య పరిస్థితులు
## వాటర్ ట్యాంక్ క్లీనింగ్ లో పంచాయతీల నిర్లక్ష్యం



**నందికొట్కూరు – ప్రభాత సూర్యుడు :** ఒకవైపు రాష్ట్రవ్యాప్తంగా వర్షా బావ పరిస్థితులు నెలకొన్నాయి. వాతావరణం శాఖ ఎల్ నినో కష్టాలు తప్పవని ఇప్పటికే హెచ్చరించింది. సహజంగా వర్షఋతు ప్రారంభంలో విజృంభించే సీజన్లో ప్రమాదకర స్థాయిలో డెంగీ, మలేరియా, టైఫాయిడ్, పునరావృతమవుతున్నాయా, అన్న భయాందోళనలు ప్రజలలో నెలకొన్నాయి. నంద్యాల జిల్లా నందికొట్కూరు మండలం బ్రాహ్మణ కొట్కూర్, వడ్డేమాన్,కోళ్ల బావాపురం, దామగట్ల గ్రామాలలో పారిశుద్ధ్య పరిస్థితిలు అధ్వానంగా ఉన్నాయి. కాలువల పూడికతీత పనులు సక్రమంగా జరగడం లేదు. రోడ్లు గుంతల మయం అయ్యాయి. ఈ పరిస్థితులు దోమలు పెరగడానికి దోహదం చేస్తున్నాయి. అలాగే వాటర్ ట్యాంకుల పరిశుభ్రతను గాలికి వదిలేశారు. అది కూడా శాస్త్రీయ పద్ధతిలో జరగడం లేదన్న ఆరోపణలు ఉన్నాయి. పై గ్రామాలలో ట్యాంక్ శుభ్రం చేయకుండానే పిల్లర్స్ పై తేదీ వేసి, సెల్ఫీ దిగి శుభ్రం చేసినామని అధికారులకు చూపించడం జరుగుతున్నది. డెంగీ మలేరియా నివారణకు ఆరోగ్యశాఖతో పాటు మున్సిపల్ పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖలు కలిసి పనిచేయాలని ఆయా గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు.


### దుబ్బాక అభివృద్ధికి అడుగడుగునా
## ఆటంకాలు కలిగిస్తున్న కొందరు నాయకులు

ఎమ్మెల్యే రఘునందన్ రావు



**సిద్దిపేట –ప్రభాత సూర్యుడు :** దుబ్బాక అభివృద్ధి విషయంలో కొందరు నాయకులు అడుగడుగునా ఆటంకాలు కల్పించడం బాధాకరమని ఎమ్మెల్యే రఘునందన్ రావు అన్నారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ... 2016లో సీఎం దుబ్బాకకు వచ్చినప్పుడు ఫైర్ స్టేషన్ కొరకు ఒక ఎకరం భూమి రైతు ఇస్తే ఇంతవరకు ఎలాంటి నిర్మాణం లేదని ఆవేదన చెందారు. సాక్షాత్తు సీఎం చెప్పిన మున్సిపల్ భవనానికి కూడా అతీగతీ లేదంటే అర్థం వీరి కపట ప్రేమ అర్థం చేసుకోవచ్చున్నారు. గజ్వేల్, సిద్దిపేటలో ఆగమేఘాల మీద భవనాలు నిర్మించారని.. దుబ్బాకలో ఎందుకు నిర్మించరని ప్రశ్నించారు. సిద్దిపేటలో విపంచి, గజ్వేల్‌లో మహంతి ఆడిటోరియం ఎట్లా పూర్తి చేశారు?.. దుబ్బాకలో ఎందుకు చేయడం లేదని నిలదీశారు. టీయూఎఫ్ఐడీసీ నిధులు వచ్చి 16 నెలలు గడిచినా ఎలాంటి టౌన్ అభివృద్ధి చేస్తలేరు.. చేయనిస్తలేరని అన్నారు. అన్ని నియోజకవర్గాల్లో ఐఓసీ భవనాలు పూర్తి అయిన దుబ్బాకలో ఇంకా కాలేదన్నారు. ప్రతి పక్షాలు ఉన్న చోట ఒక న్యాయం పాలక పక్షం ఉన్న చోట ఒక న్యాయం దురదృష్టకరమన్నారు.

### తెలంగాణ బీజేపీలో
## రోజురోజుకూ పెరిగిపోతున్న అసంతృప్తుల సంఖ్య



**హైదరాబాద్ –పభాత సూర్యుడు :** తెలంగాణ బీజేపీలో పెరిగిపోతున్న అసంతృప్తుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. ఒక్కొక్కరుగా ఉద్యమకారులు అసంతృప్తికి గురవుతున్నారు. మొన్న చంద్రశేఖర్.. నిన్న రవీంద్రనాయక్.. నేడు జిట్టా బాలకృష్ణారెడ్డి బీజేపీ నాయకత్వంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ కు మేలు చేసేలా బీజేపీ వ్యవహారం ఉందని జిట్టా ఆరోపిస్తున్నారు. బీఆర్ఎస్‌తో స్నేహంపై ప్రజలకు క్లారిటీ ఇవ్వకుంటే బీజేపీ పతనం ఖాయమని జిట్టా చెబుతున్నారు. ఎంపీ సీట్లే బీజేపీకి ముఖ్యమని.. అసెంబ్లీ ఎన్నికలను బీజేపీ హైకమాండ్ లైట్ తీసుకుంటోందని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికలకు సమయం దగ్గర పడుతున్నప్పటకీ.. ఎందుకు సన్నద్ధం కావటం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర పార్టీకి నూతన నాయకత్వం వచ్చినప్పటికీ క్యాడర్‌లో నమ్మకం కుదరటం లేదని తెలుస్తోంది. జిల్లాల్లో బీజేపీ నాయకులు పనిచేసుకొనే వాతావరణం పార్టీలో లేదని అంటున్నారు. తెలంగాణ బీజేపీని వీడే యోచనలో జిట్టాతో పాటు మరికొందరు నేతలు ఉన్నట్టు తెలుస్తోంది.

# ప్రభుత్వ ఆసుపత్రిపై మంత్రి హరీష్ రావు అసహనం

- ప్రభుత్వ ఆసుపత్రుల పనితీరును బయటపెట్టింది
- స్థానిక ఎమ్మెల్యే కు సమాచారం ఇవ్వకపోవడం ఆశ్చర్యకరం
- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డా.భోగ శ్రావణి విమర్శ



**జగిత్యాల – ప్రభాత సూర్యుడు:** జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌కు సమాచారం ఇవ్వకుండా నేరుగా ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు జగిత్యాల ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిని సందర్శించడం అంటే ఎమ్మెల్యే పైన మంత్రికి ఎంత నమ్మకం ఉందో అర్థం అవుతుందని జగిత్యాల మున్సిపల్ మాజీ ఛైర్పర్సన్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భోగ శ్రావణి విమర్శించారు. శనివారం శ్రావణి జగిత్యాలలో మీడియతో మాట్లాడుతూ ప్రజల ప్రాణాలు అంటే డాక్టర్లకు, ఆ డాక్టర్లకు సపోర్ట్ చేస్తున్న ఎమ్మెల్యే సంజయ్ కు లెక్కలేదని శ్రావణి తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో కనీస సౌకర్యాలు లేవని కనీసం మెడిసిన్ కూడా అందుబాటులో లేదని మండిపడ్డారు. జగిత్యాలకు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వస్తున్నారని తెలిసి కూడా డాక్టర్లు అందుబాటులో లేరంటే వారికి ప్రజల ప్రాణాలు అంటే ఎంత విలువ ఉందో అర్థం అవుతుందని చెప్పారు. ఆరోగ్య శాఖామంత్రి గంటన్నర పాటు ఆసుపత్రి కలియతిరిగి సమస్యలను చూసి కంగుతిన్నారని ఆమె అన్నారు. మీడియాతో మాట్లాడటానికి కూడా ఆరోగ్యశాఖ మంత్రి హరీష్ రావు ఇష్టపడలేదంటే ఆసుపత్రి పరిస్థితి ఏంటో అందరికీ తెలిసిందని ఆరోపించారు., నిజంగానే ఆసుపత్రిలో మౌలిక సదుపాయాలు ఉండి, డ్యూటీ డాక్టర్లు విధుల్లో ఉంటే హరీష్ రావు ఆనందంగా మీడియాతో మాట్లాడి వెళ్లేవారు కదా అంటూ ప్రశ్నించారు. కోరుట్ల ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు,జడ్పీ ఛైర్పర్సన్‌కు ఉన్న సమాచారం స్థానిక ఎమ్మెల్యేకు ఎందుకు లేదో చెప్పాలని ప్రశ్నించారు.

ఎమ్మెల్యే కు చెప్తే ఆయన స్థానిక డ్యూటీ డాక్టర్లకు సమాచారం చేరవేస్తారని వాస్తవ పరిస్థితులను ఆరోగ్య శాఖ మంత్రికి తెలియకుండా దాస్తారన్న అను మానంతోనే ఎమ్మెల్యేకు సమాచారం ఇవ్వలేదని శ్రావణి ఆరోపించారు. కనీసం ఈ మూడు నెలలు అయిన ప్రజారోగ్యం పైన ఒక డాక్టర్ గా సంజయ్ కుమార్ దృష్టి పెట్టాలని శ్రావణి డిమాండ్ చేశారు.

# తెలంగాణ ఆత్మ, ఆలోచన పట్టని పార్టీ కాంగ్రెస్

**హైదరాబాద్ –ప్రభాత సూర్యుడు:** బీఆర్ఎస్ శాసనసభా పక్ష కార్యాలయంలో మంత్రులు మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, జగదీష్ రెడ్డి, ఎమ్మెల్సీ, రైతుబంధు సమితి రాష్ట్ర అధ్యక్షులు పల్లా రాజేశ్వర్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. మంత్రులు మాట్లాడుతూ కరంట్ షాక్ తో కాంగ్రెస్ విలవిలలాడుతున్నది. కరంటు విషయంలో కాంగ్రెస్ పార్టీకి జాతీయంగా, రాష్ట్రాల వారీగా ఒక విధానం అంటూ ఉన్నదా ? తప్పులు మాట్లాడి సరిదిద్దుకోకుండా ఉల్టా చోర్ కొత్వాల్ కే డాంటే అన్నట్లు వ్యవహరిస్తున్నారు. పొరపాటున తప్పులు మాట్లాడితే సరిదిద్దుకోవాలి కానీ ఎదురుదాడికి దిగడం పద్దతికాదు. తెలంగాణ రైతాంగం క్షమించదు. ప్రభుత్వం యొక్క లోపాలపై విమర్శించాలంటే ఆయా రంగాలపై అధ్యయనం చేసి ఆరోపణలు చేయాలి. తెలంగాణ రైతాంగం ఇప్పుడిప్పుడే కుదురుకుంటున్నది.. రైతుకు ఎదురువచ్చి సాయం చేస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ. రూ.72 వేల కోట్లు రైతుబంధు కింద రైతులకు అందించి చేయూతనిచ్చిన ప్రభుత్వం తెలంగాణ. ఒకనాడు కరంటు లేక, ట్రాన్స్ ఫార్మర్లు కాలిపోయి విద్యుత్ కార్యాలయాల చుట్టూ తిరిగిన దుస్థితి తెలంగాణ రైతులదని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రైతులకు అలాంటి సమస్యలు లేవు .. తెలంగాణ రైతాంగం దీనిని గమనించి బుద్దిచెప్పాలి. కాంగ్రెస్ పార్టీకి తెలంగాణను ముందుకు తీసుకుపోవడంలో ఒక దార్శనికత ఉన్నదా ? ఒక ఆలోచన ఉన్నదా ? పార్టీలో మనిషికో మాట మాట్లాడతారని అన్నారు.తెలంగాణ కోసం కోట్ల మంది ఎదురుచూస్తుంటే, లక్షలాది మంది ఉద్యమిస్తుంటే, వందలమంది బలిదానాలు చేస్తుంటే తెలంగాణ అంటే దోశనా, కాఫీనా, పెసరట్టా అంటూ పరాష్కాలు ఆడారు. తెలంగాణ ఆత్మ, ఆలోచన పట్టని పార్టీ కాంగ్రెస్. అధికారం కోసం తప్ప ప్రజల కోసం కాంగ్రెస్ పార్టీ ఎన్నడూ ఆలోచించలేదు.. దానికి ఉదాహరణ కాంగ్రెస్ పార్టీ పాలన. తెలంగాణ ఉద్యమంలో కాంగ్రెస్ ది విద్రోహ పాత్ర. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కాంగ్రెస్ పార్టీ గొప్పదనం కాదు. తెలంగాణ ఇచ్చామని చెప్పడంలోనే కాంగ్రెస్ అహంకారం కనిపిస్తుంది. తెలంగాణ రాష్ట్రం ప్రజల హక్కు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు ఏం చేయాలన్నా ఢిల్లీలో స్విచ్ నొక్కాలి .. బీఆర్ఎస్ పార్టీ ఆత్మ తెలంగాణ రాష్ట్రం. కాంగ్రెస్ పాలనలో వ్యవసాయం, ఉపాధి సంక్షోభంలో పడ్డాయి. కరంటు కష్టాలు, సాగునీటి కష్టాల నుండి పుట్టుకువచ్చిందే తెలంగాణ ఉద్యమం. శాసనసభ ఉప సభాపతిగా ఉన్నప్పుడే కేసీఆర్ కరంటు ఛార్జీల పెంపు తెలంగాణను బొందపెట్టడమే అని ప్రభుత్వానికి లేఖ రాశారని అన్నారు.అధికార మదంతో చంద్రబాబు నాయుడు రెండవసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటున్నారని కేసీఆర్ విభేధించారు. ఏ విషయాలు తెలియని కొందరు సన్నాసులు నోటికొచ్చింది మాట్లాడుతున్నారు. పార్టీ ఏర్పాటుకు ముందు కొన్ని నెలల పాటు మేధోమధనం చేసి తెలంగాణ ఉద్యమానికి శ్రీకారం చుట్టారు. రాష్ట్రం ఏర్పాటుకు ముందు తెలంగాణ తీవ్ర విద్యుత్ సంక్షోభం ఎదుర్కొన్నది. నేడు ఆ పరిస్థితి నుండి తెలంగాణ బయటకు వచ్చింది. తలసరి విద్యుత్ వినియోగంలో తెలంగాణ ముందున్నది. 40 శాతం విద్యుత్ తెలంగాణ వ్యవసాయ రంగం వినియోగిస్తున్నది. 24 గంటల కరంటు మూలంగా విద్యాసంస్థలు, పరిశ్రమలు, ఐటీ రంగం నిరంతరాయంగా కొనసాగుతున్నాయి. 24 గంటలు వ్యవసాయానికి ఉచిత కరంటు విషయంలో బీఆర్ఎస్ పార్టీలో, ప్రభుత్వంలో చర్చించింది. 24 గంటల కరంటు సరఫరాను జీర్ణించుకోలేక కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని విమర్శించారు.

# మహోద్యమంలా గ్రీన్ ఇండియా ఛాలెంజ్

### రాజ్యసభ సభ్యులు సంతోష్ కుమార్ కొండగట్టు అంజన్న" ను దర్శించుకున్న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతకుమారి, మంత్రులు



**జగిత్యాల – ప్రభాత సూర్యుడు:** మూడు మొక్కలతో ప్రారంభమైన గ్రీన్ ఇండియా చాలెంజ్ ఇప్పుడు ప్రజా భాగస్వామ్యంతో ఐదేండ్లలో ఇప్పుడు మహా ఉద్యమంగా మారిందని గ్రీన్ ఇండియా ఛాలెంజ్ సృష్టికర్త,రాజ్యసభ సభ్యులు సంతోష్ కుమార్ అన్నారు. శనివారం గ్రీన్ ఇండియా ఛాలెంజ్?లో భాగంగా కొడిమ్యాల రిజర్వ్ ఫారెస్ట్ లో మంత్రులు ఇంద్ర కరణ్ రెడ్డి, గంగుల కమలాకర్?, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, స్థానిక శాసన సభ్యులు సుంకే రవి శంకర్ లతో కలిసి మొక్కలు నాటారు.తద్వారా తొలి దశలో కొడిమ్యాల రిజర్వ్ ఫారెస్ట్ పరిధిలో మొత్తం 1,094 ఎకరాల అటవీ భూమిని గ్రీన్ ఇండియా ఛాలెంజ్ లో భాగంగా దత్తత తీసుకొని అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా ఎంపీ సంతోష్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ గ్రీన్ ఇండియా చాలెంజ్ మొదలై ఐదు సంవత్సరాలు పూర్తిచేసుకుని ఆరో సంవత్సరంలోకి అడుగు పెట్టిందన్నారు. ఆరవ విడతలో పచ్చదనం పెంపు, ప్లాస్టిక్ కాలుష్యం, నియంత్రణ, అవగాహనపై కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.గ్రీన్ ఇండియా ఛాలెంజ్ లో భాగంగా తెలంగాణ తో పాటు దేశ వ్యాప్తంగా సంవత్సరాల కాలంలో లక్షలాది మొక్కలను నాటి, వాటిని సంరక్షించామన్నారు. మొక్కలకు నాటుతూ పచ్చదనాన్ని పెంచుతున్న ప్రకృతి ప్రేమికులు ప్రతి ఒక్కరికి ఎంపీ సంతోష్ ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి అల్లోల ఇంద్ర కరణ్ రెడ్డి మాట్లాడుతూ కొండగట్టు అంజనేయ క్షేత్రం అత్యద్భుతంగా తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నారని తెలిపారు. అటవీ, దేవాలయాల ప్రేమికులుగా ఎంపీ సంతోష్ కుమార్ సీఎం కు తోడ్పాటుగా ఒక కోటి 4 లక్షల రూపాయలతో కొండగట్టు అటవీ ప్రాంతం ను దత్తత తీసుకుని అటవీ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం చేపట్టనుండడంతో ఈ అటవీ ప్రాంతం దట్టమైన అటు ప్రాంతంగా అభివృద్ధి చెందుతుందన్నారు. కొండగట్టు అటవీ క్షేత్రం నుంచి 100 కిలోమీటర్ల పరిధిలోని ప్రజలకు సరిపడా ఆక్సిజన్ అందుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చేపట్టిన తెలంగాణకు హరితహారం కార్యక్రమంతో 265 కోట్ల మొక్కలను ఇప్పటి వరకూ నాటారాని అన్నారు. తెలంగాణలోని అన్ని పల్లెలు ,పట్టణాలు పచ్చదనాన్ని సంతరించుకున్నాయని తెలిపారు.స్థానిక ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ మాట్లాడుతూ చొప్పదండి నియోజకవర్గ బిడ్డగా ఎంపి సంతోష్ కుమార్ ఈ నియోజకవర్గ పరిధిలోని కొండగట్టు ఆధ్యాత్మిక క్షేత్రాన్ని దత్తత తీసుకొని అటవీ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడం గొప్ప విషయమని అన్నారు. ఎంపీ సంతోష్ కుమార్ కు ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు.అంతకుముందు కొండగట్టు ఆంజనేయస్వామిని రాజ్యసభ సభ్యులు జోగినపల్లి సంతోష్ రావు, మంత్రులు ఇంద్రకరణ్ రెడ్డి, గంగుల కమలాకర్, రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ చైర్మన్ రవీందర్ సింగ్, జగిత్యాల జెడ్పి చైర్ పర్సన్ దావ వసంత, ఎమ్మెల్యేలు సుంకే రవిశంకర్, సంజయ్ కుమార్ లతో కలిసి దర్శించుకునీ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.వాచ్ టవర్ ఎక్కి...విత్తన బంతులు విసిరి....కొండగట్టు రిజర్వ్ ఫారెస్ట్ లో మొక్కలు నాటిన అనంతరం గ్రీన్ ఇండియా ఛాలెంజ్ సృష్టికర్త రాజ్యసభ పార్లమెంటు సభ్యులు సంతోష్ కుమార్... కొండగట్టు రిజర్వ్ ఫారెస్ట్ లోని వాష్ టవర్ పైకి ఎక్కి అటవీ అందాలను వీక్షించారు సుమారు అరగంటకు వాచ్ టవర్ పైనే గడిపారు. ప్రకృతి ప్రేమికుడు ప్రకృతి ప్రకాష్ సీతాఫల విత్తనాలతో తయారుచేసిన అటవీ బంతులను విసిరారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ.శాంతి కుమారి,రాజ్యసభ సభ్యులు దీకొండ దామోదర్ రావు, సిఎం కార్యదర్శి భూపాల్ రెడ్డి, హరిత హారం ప్రత్యేక అధికారి ప్రియాంక వర్గీస్, జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా లు పాల్గొన్నారు.

## కథ చెబుతారా? ఊ కొడతాం!

- తిరుమల తిరుపతి దేవస్థానం వారి కథల పోటీకి అనూహ్య స్పందన

**కోరుట్ల – ప్రభాత సూర్యుడు:** తిరుమల తిరుపతి దేవస్థానం, హిందూ ధర్మ ప్రచార పరిషత్ ద్వారా ఉభయ తెలుగు రాష్ట్రాలలో జిల్లా స్థాయిలో నిర్వహిస్తున్న "కథ చెబుతారా? ఊ కొడతాం" అనే పేరుతో కథల పోటీ(స్టోరీ టెల్లింగ్ కాంపిటీషన్)లో భాగంగా జగిత్యాల జిల్లాస్థాయిలో కోరుట్ల పట్టణంలోని జిల్లాపరిషత్ బాలికల హైస్కూల్, కల్లూర్ రోడ్ లో నేడు నిర్వహించిన కథలపోటీకి అనూహ్య స్పందన లభించింది. జిల్లాలోని మల్యాల,కొడిమ్యాల, జగిత్యాల, రాయికల్, మల్లాపూర్, కథలాలూర్ మండలాలలోని వివిధ పాఠశాలల నుండి విద్యార్థిని,విద్యార్థులు పోటీలలో పాల్గొనగా ఒకటి నుండి ఐదవ తరగతి వరకు జూనియర్స్ విభాగము, ఆరు నుండి పదవ తరగతి వరకు సీనియర్స్ విభాగంగా పోటీలు నిర్వహించగా సుమారు 300మంది పాల్గొన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం, హిందూధర్మ ప్రచార పరిషత్ ప్రోగ్రాం ఆఫీసర్ శ్రీ రాంరెడ్డి క్రిష్ణమూర్తి, జగిత్యాల జిల్లా కనీనర్ శ్రీ మంచాల జగన్ పర్యవేక్షణలో జడ్పీహెచ్ఎస్ ,బాలికల పాఠశాల ప్రధా నోపాధ్యాయులు శ్రీ గడెల భూపతి, తెలుగు ఉపాధ్యాయులు శ్రీ కటుకోజ్వల మనోహరాచారి కార్యక్రమాన్ని సజావుగా నిర్వహించారు. న్యాయ నిర్ణేతలుగా తెలుగు ఉపన్యాసకులు శ్రీ బట్టు హరిక్రిష్ణ, చింత మోహన్ ప్రసాద్, సుజాత, మోహనమ్మ వ్యవహరించారు.

బాల బాలికలలో సృజనాత్మక ను,అద్భుతమైన ఆలోచనలను, అవగాహనను పెంపొందించడంలో కథలదే ప్రాధాన పాత్రానీ, ఏడు చేపల కథ,నాన్న పులి కథ, ఒకనాటి బాల్యం గడిచేది కాదనీ,అదే లక్ష్యంగా తిరుమల తిరుపతి దేవస్థానం, హిందూ ధర్మప్రచార పరిషత్ వారు విద్యార్థిని విద్యార్థులకు కథ చెబుతారా? ఊ కొడతాం అనే అంశం మీద కథల పోటీలు నిర్వహిస్తున్నదనీ ఈ సందర్భంగా శ్రీ మంచాల జగన్ అన్నారు.. ఈ పోటీలలో గెలుపొందిన వారికి ప్రథమ బహుమతి రూ.1,000/- రెండవ బహుమతి రూ.750/- తృతీయ బహుమతి రూ.500/- కన్సొలేషన్ బహుమతి రూ.200/- నగదుతో పాటు టిటిడి పక్షాన ప్రశంసాపత్రం కూడా బహూకరించారు. విజేతల వివరాలు: సీనియర్స్: ప్రథమ: చి.బీర్ణంది శ్రీవల్లి,8వ క్లాస్, కథ: ప్రహ్లాద చరిత్ర, శ్రీ సరస్వతి శిశు మందిర్,కోరుట్ల. ద్వితీయ: మణిజ్యోతి,10వ క్లాస్, కథ: రామాయణం, జడ్పీహెచ్ఎస్ బాలికల పాఠశాల, కోరుట్ల. తృతీయ: బి.భవాని, 10వ క్లాస్, కథ: భగీరథ చరిత్ర, జడ్పీహెచ్ఎస్ బాలికల పాఠశా, కోరుట్ల. కన్సొలేషన్: కొత్త సావర్ణి, 10వ క్లాస్, కథ: మహాభారతంలో అభిమన్యుడు, సరస్వతీ శిశు మందిర్, కోరుట్ల. జూనియర్స్ విభాగం: ప్రథమ టి.సహర్ష, 3వ తరగతి, శ్రీ సరస్వతీ శిశుమందిర్, కోరుట్ల. ద్వితీయ: బి.హర్ష, 3వ తరగతి, శ్రీ సరస్వతి శిశుమందిర్, కోరుట్ల. తృతీయ: జి.విష్వక్సేన్, 3వ తరగతి, విస్ డం హైస్కూల్, రాయికల్, కన్సొలేషన్: ఆర్.వరునిక, 2వ తరగతి, శ్రీ చైతన్య టెక్నో స్కూల్, కోరుట్ల. కార్యక్రమంలో వివిధ పాఠశాలల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కాగా కార్యక్రమానికి సహకరించిన ప్రతీ ఒక్కరికీ కృతజ్ఞతాభివందనాలు నిర్వాహకుల తెలియజేశారు.

Printed, Published and Owned by CHERUKU UPENDAR, Printed at Akshaya Printers, H/No: 7-83/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR, ABDULLAPURMET MANDAL, HAYATH NAGAR, PIN:501505, RANGAREDDY DISTRICT/ HYDERBAD CITY, TELANAGANA, EDITOR CHERUKU UPENDAR, PUBLICATION at HAMSA PUBLICATIONS, H/No: 7-83/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR, ABDULLAPURMET MANDAL, HAYATH NAGAR, PIN:501505, RANGAREDDY DISTRICT/ HYDERBAD CITY, TELANAGANA, E-mail: upendrabbk@gmail.com, RNI:TELTEL12215